ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone 1343

చందారేటు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	రు. న. పై.	రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజింగ్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

201684

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 5 :: సంచిక 192 | విజయవాడ, జనవరి 13, 1965 బుధవారం | 6 పేజీలు :: 8 పైసలు

రైతులకు సకాలంలో, హెచ్చుగా ఋణ సౌకర్యాల కల్పన

ప్రతిపాదనను ప్రభుత్వ ఆహార ధాన్యాల వాణిజ్యసంస్థ పరిశీలిస్తున్నదట

ఆంధ్రప్రభుత్వం సేకరించే బియ్యం నిల్వల బాధ్యతను కార్పొరేషన్ వహించనున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 12—

వ్యవసాయదారులకు పెట్టుబడి సౌకర్యాలు కల్పించే విషయాన్ని ప్రభుత్వ ఆహారధాన్యాల వాణిజ్యసంస్థ పరిశీలిస్తున్నట్టు నే డిక్కడ అధికారరీత్యా తెలిసింది.

ఈ సంస్థ ప్రతినిధి ఒకరు ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ పథకాన్ని గురించి బహుశా వచ్చే నెలలో నిర్ణయం సంభవమన్నారు.

రైతులకు మరింత ఉత్తమమైన పద్ధతులలో వరవడి సౌకర్యాలు కలిగించాలన్నది వాణిజ్య సంస్థ ఉద్దేశమని, అలా సౌకర్యాలు కలిగించగల విశ్వాసం ఈ సంస్థకు వుంటే అది ఈ కార్యక్రమాన్ని చేపట్టగలదని అన్నారు.

అక్టోబరు 31 వ తేదీవరకు సేకరించే పదిలక్షల టన్నుల బియ్యం విషయంలో సేకరణ అనంతరం బాధ్యతలను వాణిజ్య సంస్థకు అప్పగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

ఈ బియ్యం నిల్వ చేయడం, రవాణా చేయడం తర్వాత అవసరమైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపిణీ చేయడం వంటి బాధ్యతలను ఈ సంస్థ నిర్వర్తించగలదన్నారు.

బియ్యం నాణ్యం ప్రమాణాలను పరిశీలించడానికి ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని ఈ సంస్థ సంకల్పించినదని. ఈ విషయంలో సుమారు 130 మందికి ఉత్తర ప్రదేశ్‌లోని హాపూర్‌లో శిక్షణ ఇచ్చి ఆ తర్వాత వారిని ఆంధ్రప్రదేశ్‌లో నియమించడం జరుగుతున్నదని ఆ ప్రతినిధి అన్నారు.

భూమిలో తేమ మున్నగు వాటిని పరిశీలించడానికి ఉపయోగపడే పరికరాలను వాణిజ్య సంస్థ కొనుగోలు చేయగలదని. భారత ప్రభుత్వం ఆర్థికంటులో రాష్ట్ర ప్రభుత్వంవద్ద నిల్వవున్న బియ్యాన్ని, ధాన్యాన్నికూడా ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి తీసుకోగలదని ఆయన అన్నారు.

ఈ సంస్థ హైదరాబాద్‌లో ఒక ప్రాంతీయ కార్యాలయాన్ని, విజయవాడలో ఒక సబ్-ఆఫీసును నెలకొల్పినదని, ఇవి జనవరి ఒకటవ తేదీనుంచి పని చేస్తున్నాయని ఆయన చెప్పారు.

ఈ వాణిజ్య సంస్థకు లాంఛన ప్రాయంగా సంక్రాంతి రోజున కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేయనున్నారు.

మొదట్లో యిది దక్షిణ మండలంలో తన కార్యకలాపాలను కొనసాగించగలదు.

తర్వాత ఉత్తరాదిలోని మిగతా రాష్ట్రాలకుకూడా తన కార్యక్రమాలను విస్తరింపజేయగలదు.

ఏప్రిల్‌నుంచి దక్షిణ మండలంలోను, ఆ తర్వాత మొత్తం దేశంలోను గోధుమ పంపిణీ బాధ్యతలను కూడా కేంద్రమంచి ఈ సంస్థ తీసికొనగలదు

ఈ సంస్థ రెండు ఉపసంఘాలను నియమించనది.

వాటిలో ఒకటి ఈ సంస్థ స్వరూప స్వభావాలను గురించి పరిశీలన జరపగా, మరొకటి వివిధ రాష్ట్రాలలో గిడ్డంగి సౌకర్యాలను పరిశీలించి, ఇంకా ఏ సౌకర్యాలు అవసరమో సిఫారసు చేయగలదని ఆ ప్రతినిధి చెప్పారు.

హైదరాబాద్‌లో ఆహార వాణిజ్య సంస్థ కార్యాలయం

హైదరాబాద్, జనవరి 12 — భారత ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ ప్రాంతీయ కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఈ ఆఫీసు జనవరి ఒకటవ తేదీ నుంచి హిమాయత్‌నగర్ లోని ఇండియా కేంద్ర నూనె విత్తనాల కమిటి కార్యాలయంవున్న భవనంలో పనిచేస్తున్నది.

ప్రాంతీయ కార్యాలయం మేనేజర్‌గా శ్రీ కె. వి. నటరాజన్ పదవీ స్వీకారం చేశారు.

ఈ దిగువ రెండు టెలిఫోన్ నెంబర్లద్వారా శ్రీ నటరాజన్‌తో మాట్లాడవచ్చు: ఆఫీస్: 35582. రెసిడెన్సు: 35541.

తాజా వార్త

హైదరాబాద్ జనవరి 12—అఖిల భారత స్థాయిలోను, దేశంలోని ఇతర ప్రాంతాలలోను వున్న యువజన కాంగ్రెసు సంస్థలను రద్దు చేయాలని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నిశ్చయించింది.

"ఇలు అద్దె కడుగుతే, పిల్లలెంతమందని అడుగుతారు— ఇదేం కుటుంబ నియంత్రణ ఆఫీసా?"

ఈ యేడే కోసిగిన్ లండన్ సందర్శన

రష్యాలో హెరాల్డ్ విల్సన్ పర్యటనకూడా

లండన్, జనవరి 12 —

ఈ ఏడాదిలో బ్రిటిష్ ప్రధాని విల్సన్ సోవియెట్ యూనియన్‌లోను, సోవియెట్ ప్రధాని కోసిగిన్ బ్రిటన్‌లోను అధికార పర్యటన జరపగలరని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రధాని అలెక్సి కోసిగిన్ ఈ వసంత కాలంలో బ్రిటన్ సందర్శిస్తారు.

ఈ పర్యటనలకు సంబంధించిన ప్రకటనలను మాస్కో, లండన్‌లో నిన్న రాత్రి ఒకేసారి విడుదల చేశారు.

కోసిగిన్ వచ్చే ఏప్రిల్‌లోగాని, లేక మే నెలలోగాని బ్రిటన్‌వచ్చి కొన్నిరోజులపాటు పర్యటించగలరని ఇక్కడి అధికార వర్గాలవారు తెలియజేశారు.

సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో లండన్ సందర్శించిన తర్వాతనే, ప్రధాని కోసిగిన్ బ్రిటన్ రాగలరని పై వర్గాల వారు పేర్కొన్నారు.

శ్రీ గ్రోమికో మార్చి మధ్య భాగంలో లండన్ రాగలరని. ఈ విషయమై త్వరలోనే అధికార ప్రకటన వెలువడ గలదని తెలియవచ్చింది.

ఈ యేడాదిలో మాస్కో సందర్శించవలసిందిగా సోవియెట్ యూనియన్ నుంచి అహ్వానాన్ని బ్రిటిషు ప్రధాని విల్సన్ అంగీకరించినట్టు ఇక్కడి దౌత్య వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

సోవియెట్ ప్రధాని కోసిగిన్ బ్రిటన్‌ను సందర్శించిన తర్వాతనే ప్రధాని విల్సన్ మాస్కో వెళ్ళగలరని పేర్కొన బడింది.

పాకిస్తాన్‌నుంచి ఇండియాకు 50 వేల టన్నుల బియ్యం

కరాచి, జనవరి 12—ఇండియాకు వచ్చే మార్చినెల ముగిసే లోపుగా పాకిస్తాన్ 50 వేల టన్నుల బియ్యం సప్లయిచేసే ఒప్పందంపై నేడు రావల్పిండిలో ఉభయదేశాల ప్రతినిధుల మధ్య సంతకాలు జరిగినవి.

ఈ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌కు ఇండియా రైల్వే సామగ్రిని, ఇతరవస్తువులను సరఫరా చేస్తుంది.

విద్యార్థుల రుసుము రద్దు

విజయవాడలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 12 — వచ్చే సంవత్సరం నుంచి సెకండరీ విద్యా స్థాయివరకు విద్యార్థుల రుసుమును రద్దు చేయవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

ఇంతవరకు ఈ సదుపాయాన్ని బాలికలకు కలుగజేశారు. ఇకనుంచి దాన్ని బాలురకు కూడా కలుగజేయాలనే సంకల్పించి వున్నట్టు ఆయన తెలిపారు.

జాతీయ క్రిస్టియన్ మహాసభలో ముఖ్యమంత్రిప్రసంగిస్తూ విద్యాభివృద్ధి సాధించనిదే ఏ రంగంలోను అభివృద్ధి సాధ్యపడదని అన్నారు.

అందుచేత ప్రతివారు తప్పక తమ పిల్లలకు కనీసంసెకండరీ స్థాయివరకు అయినా విద్య చెప్పించాలని కోరారు.

శ్రీ కె.ఎల్.ఎన్.ప్రసాద్ విజయవాడతిరిగిరాక

విజయవాడ జనవరి12—"ఆంధ్రజ్యోతి" మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.ఎల్.ఎన్ ప్రసాద్ మాస్కో, లెనిన్‌గ్రాడ్, లండన్, పారిస్, బెర్లిన్, జెనీవా, రోమ్, ప్రాగ్, ప్రాంక్‌ఫర్టు మున్నగు నగరాలలో సుమారు రెండు నెలలపాటు పర్యటించి నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చారు.

రైల్వేస్టేషన్‌లో పెక్కుమంది మిత్రులు, అభిమానులు వారికి స్వాగతం చెప్పి అభినందనలు తెలియజేశారు.

ఆఫ్రో - ఆసియన్ రాజ్యాల ద్వితీయ మహాసభ

మలేసియాను ఆహ్వానించాలన్న ఇండియా సూచనకు జపాన్ సమర్థన

టోక్యో, జనవరి 12— అల్జీర్సులో ఈ ఏడాదిలో జరగనున్న ఆఫ్రో - ఆసియన్ రాజ్యాల ద్వితీయ మహాసభకు మలేసియాను ఆహ్వానించాలన్న ఇండియా సూచనను తాము గట్టిగా సమర్థించగలమని జపాన్ విదేశాంగ శాఖ నిన్నరాత్రి ప్రకటించింది.

ఈమహాసభకు మలేసియాను ఆహ్వానించడాన్ని ఇండోనీసియా, చైనాలు ప్రతిఘటిస్తున్నవి.

మలేసియాతో ఇండోనీసియాకు వివాదం వున్నప్పటికీ దాన్ని అల్జీర్స్ సభకు ఆహ్వానించాలని ఇండియాతో జపాన్ పూర్తి సానుభూతి వెలిబుచ్చినట్టు విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

ఈ సమస్యపైన ఆసియాకు సంబంధించిన ఇతర సమస్యలపైనా ఇండియా, జపాను పరస్పరం సంప్రదింపులు జరుపుతున్నట్టు ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఆఫ్రో-ఆసియన్ దేశాలలో పెక్కు దేశాలు మలేసియాను గుర్తించి, దానితో దౌత్య సంబంధాలు నెరపుతున్నవని, ఆఫ్రో-ఆసియన్ కుటుంబంలో దానికిగల హక్కును త్రోసిపుచ్చరాదని జపాన్ విదేశాంగశాఖ పేర్కొన్నది.

మలేసియాను ఆహ్వానించాలన్న ఇండియా తీర్మానంపై ఓటింగ్ జరిగిన పక్షంలో ఎక్కువ మంది సభ్యులు అందుకు అనుగుణంగా ఓటు చేయగలరనడంలో ఎట్టి సందేహం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

మలేసియాను ఆహ్వానించ పక్షంలో ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సభను విచ్ఛిన్నం చేయడానికి ఇండోనీసియా యత్నించే అవకాశం కలదా అన్న ఆంశంపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. అట్టి పరిస్థితికి తాము సిద్ధంగా లేమని ఆయన అన్నారు. ఇటీవల కయిరోలో రాయబారుల స్థాయిలో జరిగిన సన్నాహక సదస్సు సమావేశం నివేదిక జపాన్ విదేశాంగ శాఖకు అందినది.

మైసూరు హైకోర్టు మాజీ జడ్జి శ్రీ ఎం. అర్. ఇక్బాల్ హుస్సేన్ రాష్ట్రానికి విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులైనట్టు బెంగుళూరు వార్త.

విజయవాడలో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ జాతీయ క్రైస్తవ మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి ఫొటో

ఆర్థిక ప్రాతిపదికపై ప్రభుత్వ సహాయం

విజయవాడ జాతీయ క్రైస్తవ మహాసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 12—

ఆర్థిక ప్రాతిపదికపై వెనుకబడివున్న వారందరికీ సహాయం చేయాలనే నిర్ణయంవల్ల ప్రస్తుతం ప్రోత్సాహం పొందుతున్న వర్గాల వారికి ఎట్టిలోటు రాదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ స్పష్టపరచారు.

నేటి ఉదయం ఇక్కడ కృష్ణా జిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్ హాలులో జాతీయ క్రిస్టియన్ మహాసభకు శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ క్రైస్తవ సభలలో క్రిస్టియన్లకు మరింతగా ప్రాతినిధ్యం లభించేందుకు భవిష్యత్తులో కృషి జరగగలదని అన్నారు.

హాస్టల్స్‌లో విద్యార్థికి యిచ్చే ఉపకార వేతనం నెలకు 15 రూపాయల నుంచి 17 కు ఇటీవల పెంచినట్టు అయన వెల్లడించారు.

సమాజంలో అందరి అభివృద్ధికి సమానావకాశాలు కల్పించడానికి కృషి జరుగుతుందని, అయితే కడచిన 17 సంవత్సరాలలో సాధించిన ఫలితాలు క్రమంగా ప్రతివారికి దక్కడంలేదని అన్నారు.

క్రిస్టియన్‌లు కూడా హరిజనులవలె ఆర్థికంగా వెనుకబడి వున్నారని ముఖ్యమంత్రి అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 80 లక్షల మంది క్రిస్టియన్స్ వుండవచ్చునని ఆయన అన్నారు.

క్రిస్టియన్లకు ప్రత్యేక రిజర్వేషన్ అవసరం లేదని రాజ్యాంగ నిర్మాతలు నిర్ణయించారని, ఆ నిర్ణయాన్ని అందరూ ఆమోదించారని అప్పటినుంచి క్రైస్తవ సభలలో క్రిస్టియన్‌ల ప్రాతినిధ్యం క్రమంగా తగ్గుతూ వస్తున్నదని వివరించారు.

అయితే క్రైస్తవ సభలలో హరిజనుల సంఖ్య హెచ్చుతున్నదని అన్నారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి దేశ సమస్యలను గురించి ప్రస్తావించారు. ఎవరో విదేశస్తులు మనదేశాన్ని సుసంపన్నం చేయడానికి పూర్తి బాధ్యతను స్వీకరించరని, అయితే కష్టదశలో వున్నప్పుడు సహాయం చేయగలరని, మన స్థితిగతులను మనమే మెరుగుపరచుకోవాలని అన్నారు.

వచ్చే కొన్ని సంవత్సరాలు కష్టాలను ఎదుర్కొనవలసి అందరూ సంసిద్ధులవడాలని, సమైక్యతతో దేశ రక్షణ కృషికి తోడ్పడాలని అన్నారు.

దేశ రక్షణ కృషికి అంతరాయం కలగుజేయు చర్యలను ఎంతమాత్రం సహించలేమని హెచ్చరించారు.

"ఎవరో ఏదో తీసుకొచ్చి పెడతారని భ్రమించడం వద్ద బుద్ధి తక్కువ అని అన్నారు.

నల్గవ ప్రణాళికలో సామాజిక సంక్షేమం పథకాలకు అధికంగా డబ్బు కేటాయించనున్నట్టు ఆయన తెలిపారు.

ఇంతకు పూర్వం శ్రీ అనందరావు, శామ్యుల్, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ అప్పిరెడ్డి జోసెఫ్ స్వాగతం చెప్పారు.

నిన్న జరిగిన విషయ నిర్ణయ సభ నిర్ణయాలను శ్రీ పాలవ్ తెలియజేస్తూ, క్రైస్తవ సభలలో క్రిస్టియన్లకు అధిక ప్రాతినిధ్యం యివ్వాలని కోరారు

ప్రసిద్ధ కవి శ్రీ జాషువా ప్రసంగిస్తూ క్రిస్టియన్లు సంఘటితంతో వ్యవహరించాలని కోరారు.

చతుర్థ ప్రణాళికలో అదనపు పనులు

మూడువేల కోట్ల మేరకు సేకరించడం సాధ్యంకాదని శ్రీ కామరాజ్ అభిప్రాయం

మద్రాసు, జనవరి 12—

చతుర్థ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా మూడువేల కోట్ల రూపాయలు సమకూర్చగలవని భావించడం ఆచరణ సాధ్యంకాదని తాను అభిప్రాయ పడుతున్నట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు వివరించారు

శ్రీ కామరాజ్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తృతీయ ప్రణాళికా కాలంలో పెక్కు రాష్ట్రాలు వ్యవహరించిన తీరునబట్టి చూస్తే నాల్గవ ప్రణాళికలో అని ఈ అదనపు పనులను సమకూర్చగలవని ఆశించడం తగదన్నారు.

సేతు సముద్రం ప్రాజెక్టు తప్పక చతుర్థ ప్రణాళికలో చేర్చబడగలదని కామరాజ్ అన్నారు.

హిందీని అధికార భాషగా చేసినందుకు నిరసనగా రిపబ్లిక్ దినోత్సవాన్ని విచార దినంగా పరిగణించాలని ద్రవిడ మున్నేట్ర కజగం సంకల్పించడాన్ని గురించిన ప్రశ్నకు శ్రీ కామరాజ్ సమాధానమిస్తూ, డి. ఎం. కె. తలపెట్టిన హిందీ వ్యతిరేక ఉద్యమం విఫలమైనదని, అందువల్ల అది ఎత్తివేయ చెప్పినదని అన్నారు.

జకర్తా చర్యలకు పెకింగ్ సమర్థన

ఇండొనీసియాకు తాము తోడ్పడగలమని మార్షల్ చెన్ యీ ప్రకటన

రాజకీయ నాయకులు అప్రమత్తంగా వుండాలని ప్రెసిడెంట్ సుకర్నో ఆదేశం

జకర్తా, జనవరి 12—

తమ దేశం ఐక్యరాజ్య సమితినుంచి ఉపసంహరించుకున్నందువల్ల, రాజకీయ నాయకు లందరు అప్రమత్తంగా వుండాలని ఇండొనీసియా ప్రెసిడెంట్ సుకర్నో ఆదేశించారని విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నిన్న ఇక్కడ తెలియజేశారు.

ప్రెసిడెంట్ సుకర్నో, విదేశాంగ మంత్రి సుబాంద్రియో, సమితిలో ఇండొనీసియా ప్రతినిధి శ్రీ ఎల్.ఎన్. పాలార్ నిన్న జరిపిన చర్చల అనంతరం సుకర్నో పై ఆదేశాన్ని వంపినట్టు తెలిపారు.

ఐక్యరాజ్య సమితి నుంచి ఇండొనీసియా ఉపసంహరించుకొనాలన్న నిర్ణయాన్ని నిన్న జరిగిన పార్లమెంటు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై వచ్చే శుక్రవారం నాడు డాక్టర్ సుబాంద్రియో పార్లమెంటులో ప్రకటన చేయగలరని తెలియవచ్చింది.

మంత్రి వర్గం పునర్వ్యవస్థీకరణ

ఈ నెలాఖరులోగా మంత్రివర్గం పునర్వ్యవస్థీకరించబడగలదని భావిస్తున్నట్టు ప్రముఖ పత్రిక "సుబ ఇండొనీసియా" పేర్కొన్నది.

ఇండొనీసియాలో అతివాద రాజకీయ సక్తమైన "పార్టీలో", మార్క్సిస్టు మార్క్సా పార్టీ నాయకులను (ఈ పార్టీని నిషేధించారు) విడుదల చేసి, కమ్యూనిస్టు సభ్యులతో కూడిన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగా ప్రెసిడెంట్ సుకర్నోకు విజ్ఞప్తి చేసినట్టు మరొక అతివాద పత్రిక "బింటాంగ్‌టిమర్" తెలియజేసింది.

అమెరికన్, బెల్జియన్ ఎస్టేట్లను ప్రభుత్వ స్వాధీనపరచుకొనాలని ఇండొనీసియా ఎస్టేట్ కార్మికుల సంఘం "సార్బుపి" తీర్మానించినట్టు అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

మలేసియాకు అదనపు సైనిక దళాలు

జసల్టన్, సాబా, జనవరి 12— బ్రిటన్ సైనిక వ్యవహారాల శాఖమంత్రి శ్రీ ఫ్రెడ్ ముల్లే సింగపూర్‌నుంచి నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ఇండొనీసియా - మలేసియాల మధ్యగల వివాదాన్ని బ్రిటన్ శ్రద్ధతో పరిశీలిస్తున్నదని, అవసరమనుకున్నప్పుడు బ్రిటన్ అదనపు సైనిక దళాలను మలేసియాకు పంపగలదని చెప్పారు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు మలేసియాకు అందజేసిన సైనిక సహాయం పట్ల తాము సంతృప్తి చెందామని, పై రెండు దేశాల నుంచి మరింత సహాయం కోసం చేచివున్నామని ఆయన అన్నారు.

మలేసియాకు బ్రిటన్‌నుంచి పూర్తి అండదండలు కలవని, మొత్తం కామన్వెల్త్ దేశాల సహకారం కూడా దీనికి కలదని తన పర్యటన ద్వారా తెలుసుకున్నానని శ్రీ ముల్లే పేర్కొన్నారు.

ఇండొనీసియాపై దాడి చేయాలన్న విజయమై ఇంతవరకు ఎట్టినిర్ణయం చేయబడలేదని, కాని ఇండొనీసియా దురాక్రమణ చర్యలను మాత్రం గట్టిగా ప్రతిఘటించగలమని ఆయన చెప్పారు.

మార్షల్ చెన్ యీ ప్రకటన

హాంగ్‌కాంగ్ జనవరి 12— ఐక్యరాజ్య సమితినుంచి ఇండొనీసియా ఉపసంహరించుకున్నందువల్ల అమెరికా సామ్రాజ్యవాదులు తమ దురాక్రమణకు సాధనంగా సమితిని మరింతకాలం వినియోగించుకొనజాలరని చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ పేర్కొనట్టు పెకింగ్ రేడియో ప్రకటించింది.

సమితి నుంచి వైదొలగాలని ప్రెసిడెంట్ సుకర్నో తీసుకున్న నిర్ణయం "విప్లవాత్మకమైన చర్య" అని, ఈ చర్య సామ్రాజ్యవాదులను, అమెరికా నాయకత్వానగల పాత, కొత్త వలస పాలకులను ఎంతగానో కలవరపరచిందని చెన్ యీ అన్నారు.

ఇండొనీసియాపై రాజకీయ ఒత్తిడి ఆర్థిక దిగ్బంధనంతోపాటు, ప్రత్యక్ష దురాక్రమణ అంటే ఉద్దేశంతో తమ స్థావరంగా చేసుకొనడానికి అమెరికన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మలేసియాను సృష్టించారని చెన్ యీ విమర్శించారు.

సుకర్నో నిర్ణయాన్ని చైనా ప్రభుత్వం, ప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారని, సామ్రాజ్య వాదులకు, వలసకత్తులకు ఇండొనీసియా ప్రజలు కొనసాగిస్తున్న పోరాటంలో చైనీస్ ప్రజలు సహకరించగలరని ఆయన చెప్పారు. అంతిమ విజయం ఇండొనీసియా ప్రజలదే నన్నారు.

మలేసియాపై దురాక్రమణ వాంఛనీయం కాదు: జి. వి. కృష్ణా వివరణ

సింగపూర్, జనవరి 12— ఇండొనీసియాతో మైత్రి నెరపాలన్న వాంఛ ఇండియాకు, మలేసియాకు కూడా కలదని కాని మలేసియా సరిహద్దులను బ్రయోగంద్వారా

(మిగతా 2 వ పేజీలో)

సంక్రాంతి ప్రత్యేకానుబంధం

సంక్రాంతి పర్వ సందర్భంగా 14-1-65 తేదీ "ఆంధ్రజ్యోతి" ప్రత్యేకానుబంధంతో సహా ఎక్కువ పేజీలతో వెలువడుతుంది.

వెల: 15 పైసలు.

—మేనేజరు, "ఆంధ్రజ్యోతి"

1965 జనవరి 13 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
పుష్య శుద్ధ దశమి
దశమి : ప॥ 11_17
కృత్తిక : తె॥ 4_13
వర్జ్యం : సా॥5_42 నుంచి 6 11 వరకు

1965 జనవరి 14 గురువారం
శ్రీ క్రోధినామ సంవత్సర
పుష్య శుద్ధ ఏకాదశి
ఏకాదశి : ప॥ 8_11
ద్వాదశి : తె॥ 5_53
రోహిణి: రా॥ 2_43
వర్జ్యం : రా॥ 7_24 నుంచి 8_51 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సమితికి పోటీ

వెనుకటి కొక ముసలిది తాను, తన కోడిపుంజు, తన కుంపటి లేనిదే లోకమే లేదనుకున్నదట. ఐక్యరాజ్యసమితి నుంచి తాము ఉపసంహరించుకున్నందువల్ల ఆసియాలో దాని ప్రభావం తగ్గిపోతుందని భావిస్తున్న ప్రెసిడెంట్ సుకర్ణో వైఖరి పైన చెప్పిన ముదుసలి దాని స్వాతిశయం వలెనే వుంది.

సమితి నుంచి ఇండొనీసియా ఉపసంహరణ తాత్కాలికమో కాదో తెలియదు గాని, అది శాశ్వతమయిన చర్య అయినట్టే ప్రవర్తిస్తున్నది. ఏదేశం దాన్ని సమర్థించడం లేదు. మలేసియా సమస్యపై జకర్తా వైఖరిని సమర్థిస్తున్నట్టు ప్రకటించిన రష్యా కూడా సమితి నుంచి ఉపసంహరించుకోవద్దని దానికి హితవు చెబుతున్నది. చైనా ఇండొనీసియా చర్యను సమర్థిస్తున్నది గాని అది తోక తెగిన నక్క సలహాను పోలినదే.

పోతే, ఐక్యరాజ్య సమితికి పోటీగా మరొక ప్రపంచ సంస్థను స్థాపించడానికి ఇండొనీసియా ప్రయత్నిస్తుందట. ఇది దాని స్వాతిశయానికి ఇంకొక నిదర్శనం. సమితిపై విద్వేషం గల రాజ్యాలు కొన్ని ప్రపంచంలో వున్నాయి. సమితి నిర్ణయాలలో కొన్నిటితో ఏకీభవించలేని దేశాలు, కొన్నిటిని వ్యతిరేకిస్తున్న దేశాలు ఇండియాతో సహా ఎన్నో వున్నాయి. అంతమాత్రాన వీటిలో ఏదీ సమితినుంచి శాశ్వతంగా తప్పుకొనడానికి, పోటీ సంస్థను స్థాపించడానికి యత్నించలేదు.

సమితి పూర్తిగా లోపరహితమయిన సంస్థ కాదు. అది స్థాపించబడిన నాటి నుంచి నేటివరకు పరిష్కరించిన సమస్యలకంటె పరిష్కరించలేకపోయినవే ఎక్కువ వుండి వుండవచ్చు. చాల సందర్భాలలో అది అగ్ర రాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధానికి రంగస్థలంగానే ఉపయోగపడింది. నిరాయుధీకరణ, అణ్వస్త్ర నిషేధం, వలస దేశాలవిముక్తి, జాతి వివక్ష మొదలయిన పెక్కు సమస్యలను అది ఏమీ చేయలేకపోయింది. చైనావంటి పెద్ద రాజ్యాన్ని అది దూరంగా వుంచింది. ఇవన్నీ నిజమయినప్పటికి, వివిధ దేశాలు లోకచోట సమావేశమై అంతర్జాతీయ సమస్యలను చర్చించుకొనడానికి అంతకు మించిన వేదిక లేదు; ప్రపంచ శాంతిని, ముఖ్యంగా అల్ప రాజ్యాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి మరొక సాధనం లేదు. దాని ఉప సంస్థలైన వైజ్ఞానిక సమితి, ఆరోగ్య, ఆహార సంస్థలు మొదలయినవి చేతనయిన మేరకు వివిధ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తున్నాయి. అందు చేతనే కమ్యూనిస్టు కూటంతో సహా అన్ని దేశాలు సమితి కొనసాగాలని వాంఛిస్తున్నాయి.

ఇండొనీసియా అగ్నేయాసియాలో ఒక ముఖ్యమయిన రాజ్యమే కావచ్చు. దానిపై అభిమానం గల ఆఫ్రో - ఆసియన్ రాజ్యాలు కొన్ని వుండవచ్చు. అంతమాత్రాన పోటీ ప్రపంచ సంస్థను స్థాపించే యోగ్యత దానికి లేదు. అట్టి సంస్థలో ఒక వేళ కొన్ని రాజ్యాలు చేరినా జోగీ జోగీ చేరినట్టే కాగలదు. అది ప్రధానంగా వెనుకబడిన రాజ్యాల సంఘమే కాగలదు. పెద్దవి, చిన్నవి నూటపదికిపైగా చేరిన ఐక్యరాజ్యసమితే ఎన్నో సందర్భాలలో నిస్సహాయమైపోయి నప్పుడు డాక్టర్ సుకర్ణో మరొక సంస్థను నెలకొల్పి ఏదో సాధించగల మనుకొనడం భ్రమ.

శాసన సభ్యులలో క్రమశిక్షణా రాహిత్యం

ప్రజల అసంతృప్తికి నిదర్శనమని శ్రీ హుకుంసింగ్ వివరణ

బొంబాయి, జనవరి 12— ఆర్థిక రంగంలో ప్రజల అసంతృప్తికి శాసన సభ్యులలో నానాటికి పెరుగుతున్న క్రమశిక్షణా రాహిత్యం నిదర్శనమని లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నిన్న తెలిపారు.

ప్రజల కష్టనష్టాలను ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రజా ప్రతినిధులు ఆత్రపడుతున్నారని ఈ కృషిలో ఒక్కొక్కప్పుడు వారు ఉద్రిక్తులై భాషను ప్రయోగించడంలోను, తమ చర్చలలోను ఆ ఉద్రిక్తతను ప్రదర్శిస్తున్నారని అయన అన్నారు.

దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనడమే యిందుకు కారణమని, త్వరితంగా ఆర్థికాభివృద్ధిని సాధించకపోతే రాజకీయ సుస్థిరత దెబ్బతినగలదని హుకుంసింగ్ అన్నారు.

ఇక్కడ తనకు జరిగిన పౌర సన్మానానికి హుకుంసింగ్ సమాధానమిస్తూ ఆకలితోమాడుతున్న వ్యక్తికి అయిదేళ్ళ కొకసారి ఓటు హక్కు యిచ్చామంటే చాలదని, జీవితపు కనీసావసరాలను అతనికి సమకూర్చాలని అన్నారు.

ఈ కనీసావసరాలను కల్పించడానికి రాజ్యాంగం అమోదించిన పద్ధతు హామీ ఇవ్వడం జరిగినదని, అయితే పదిహేడు సంవత్సరాలు గడచినా యీ లక్ష్యాన్ని మనం సాధించలేకపోయామని అన్నారు.

శాసన సభలో ఎవరు మంచి వక్త?

శాసన సభలో ఎలాంటి సభ్యుని మంచి వక్తగా పేర్కొనవచ్చు?

ఈ ప్రశ్నకు లోకసభ స్పీకర్ శ్రీ హుకుంసింగ్ సమాధానమిస్తూ తాను మితంగా మాట్లాడి, ఇతరుల ప్రసంగాలను సహనంతో వినేవారే నన్నారు.

అయితే దీర్ఘకాల అనుభవంవల్ల తాము ప్రసంగించాలన్న అభిలాషను అణచుకొనడం వల్లమాత్రమే ఇది సాధ్యమన్నారు.

జకర్తా ప్రవర్తన

(1 వ పేజీ తరువాయి)

మార్చాలన్నవాదనను తాము అంగీకరింపజాలమని మలేసియాలో భారత హైకమిషనర్ కార్యాలయంలో ప్రథమ కార్యదర్శి శ్రీ జి.వి. శుక్లా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

కౌలాలంపూర్‌లోని మలయన్ టైమ్స్ అనే పత్రికలో శ్రీ శుక్లా సంపాదకీయ లేఖ వ్రాస్తూ దానిలో పై విధంగా పేర్కొన్నారు.

ఈ పత్రిక లోగడ ఇండియా అనుసరిస్తున్న తటస్థ వైఖరిని సంపాదకీయ వ్యాసంలో విమర్శించింది.

ఇండొనీసియా దురాక్రమణ నుంచి రక్షించుకునే నిమిత్తం, మలేసియాకు, ఇండియా ఆర్థిక సహాయంగాని, సైనిక సహాయంగాని అందజేయడం లేదని ఈ పత్రిక వ్రాసింది.

డబ్బు, సైనిక దళాలను పంపితేనే సహాయమనుకొనడం పొరపాటని, ఒక దేశం తన మిత్ర దేశానికి మరే రూపంలోనైనా తోడ్పడవచ్చునని శ్రీ శుక్లా పేర్కొన్నారు.

ఇండియా అనుసరిస్తున్న విధానం ప్రజాస్వామ్యానికి, కమ్యూనిజానికి మధ్య తటస్థ విధానంకాదని, ఇండియా అచ్చితంగా ప్రజాస్వామ్య విధానాన్నే ఎంచుకున్నదని, అలీన విధానమంటే తటస్థ విధానమని భావించరాదని సైనిక కూటాలలో చేరకపోవడమని గుర్తించాలని శ్రీ శుక్లా వివరించాడు.

"పరిశ్రమల అభివృద్ధికి ప్రజా సహకారం కావాలి"

విజయనగరంలో సర్వారాయ టెక్స్‌టైల్స్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి సూచన

పారిశ్రామికవేత్తలను అన్నివిధాలా ప్రోత్సహించడం ప్రభుత్వం లక్ష్యమని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విజయనగరం, జనవరి 12—

దేశాభ్యున్నతికి పరిశ్రమలు దోహదం చేస్తాయని, కావున వాటిని స్థాపించడానికి ప్రజలు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడ సర్వారాయ టెక్స్‌టైల్స్ మిల్లుకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

పరిశ్రమలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి, వాటి స్థాపనకు తోడ్పడాలని ముఖ్యమంత్రి ఉద్బోధించాడు. మిల్లు ప్రారంభోత్సవం చేయడానికి తనను ఆహ్వానించినందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి మిల్లు డైరెక్టర్లకు కృతజ్ఞత తెలియజేశాడు. ఇటువంటి పరిశ్రమలు నెలకొల్పేవారు, ఏ పార్టీకి చెందినా, వారిని ప్రోత్సహించడానికి ప్రజలు కృషి చేయాలన్నారు.

దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే స్థానికుల లక్ష్యమని ముఖ్యమంత్రి పోల్చాన్నారు. ఇటువంటి పరిశ్రమలు సహకార రంగంలో స్థాపించాలని ప్రభుత్వానికి ఉద్దేశం కలదని. అవి ఏ ప్రాతిపదికపై నెలకొల్పినప్పటికీ వాటిని ప్రోత్సహించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించాడు. పరిశ్రమలను నెలకొల్పగలవారు మన రాష్ట్రంలో పెక్కుమంది కలరని, అట్టివారు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులుకూడా మన రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పాలని కోరుతున్నారని వారిని కూడా ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. పరిశ్రమల స్థాపన విషయంలో దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభలో కొన్ని తీర్మానాలు ఆమోదించామని ఆయన చెప్పారు. వ్యవసాయోత్పత్తులవంటిని ఇతోధికంగా అభివృద్ధిపరచుకొనడానికి దృష్టిని కేంద్రీకరించడానికి వీలుగా రాజకీయ కార్యక్రమాలను పటిష్టం చేసుకొనాలని ప్రధానమంత్రి ఇటీవల పేర్కొన్నారని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

యజమానికి, కార్మికునికి మధ్య సామరస్యం వుండాలని వారందరు పరస్పర సహకారంతో కృషిచేయాలని, చట్టానికి కట్టుబడి వుండాలని ముఖ్యమంత్రి చెప్పారు.

సర్వారాయ టెక్స్‌టైల్ మిల్లు అన్ని విధాలా జయప్రదం కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష వెలిబుచ్చారు.

ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించిన మేనేజ్‌మెంట్ వారిని ముఖ్యంగా శ్రీ బిక్కిన వెంకటరత్నం, శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావు, శ్రీ ఎన్. బి. పి. చలపతిరావు ప్రభృతులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞత తెలియజేశాడు.

ఇక్కడ పొంటివాడ అగ్రహారంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉత్సవంలో సర్వారాయ టెక్స్‌టైల్స్ మిల్లుకు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

56 వేల రూపాయలు వెచ్చించి యజమానులు 14 ఎకరాల ఈ స్థలాన్ని కొన్నారు. మామిడి తోరణాలతోను, పతాకాలతోను, మిల్లు ప్రాంగణాన్ని శోభాయమానంగా అలంకరించారు. మిల్లు ఆవరణలోని విశాలమయిన రోడ్లలో అర్చీలు ఏర్పాటు చేశారు. సువిశాలమయిన మిల్లు భవనాన్ని వివిధ రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.

లోగడ మామిడితోపుగల ఈ ప్రాంతం ప్రకృతి రమణీయకతతో భవనాలకు మరింత శోభను సంతరించి పెట్టాయి, మిల్లుకు చేరివున్న అతిథిగృహాలు విశాలంగానిర్మించారు. నిన్న ఉదయం 10_25 గంటలకు జరగవలసిన మిల్లు ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి సౌకర్యార్థం మధ్యాహ్నం 3_30 గంటలకు ఏర్పాటు చేశారు.

భారీఎత్తున 500 మందికి విందు చక్కగా ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సరిగా మూడుగంటలకు వచ్చారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి పేట ఏర్పాటుచేసిన ముఖద్వారంవద్ద ఆయనకు మిల్లు డైరెక్టర్లు, చైర్మన్ ప్రభృతులు స్వాగత మిచ్చారు. నీరిరంగు రిబ్బన్ కత్తిరించి కొబ్బరికాయ కొట్టడంద్వారా ముఖ్యమంత్రి మిల్లుకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు బిక్కిన వెంకటరత్నం, ఎన్. బి. పి పట్టాభిరామారావు, ఎస్. బి. పి. చలపతిరావు ప్రభృతులు వెంటరాగా శ్రీ బ్రహ్మానందరెడ్డి మిల్లులోని అన్ని విభాగాలను తిలకించారు. మిల్లు పనిచేసే తీరును తెలుసుకోడంలో ముఖ్యమంత్రి ఆసక్తి చూపారు. మిల్లు తిరగడానికి ఆయన చేతితో ప్రారంభించారు.

అనంతరం నాదస్వరం, బ్యాండ్ వాయిద్యాలతో ముఖ్యమంత్రిని వేదికవద్దకు గొనివచ్చారు. మిల్లు ఆవరణలోగల హాలులో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై డైరెక్టర్ల బోర్డు సభ్యులు, విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజాసాగి సీతారామరాజు, కలెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్ ప్రభృతులు ఆసీనులయ్యారు. శ్రీమతి శాంతమ్మ ప్రార్థన చేశారు.

శ్రీ పట్టాభిరామారావు ప్రసంగిస్తూ, ఎంత కార్యభారమున్నా మిల్లు ప్రారంభోత్సవం చేయడానికి ముఖ్య మంత్రి వచ్చి సందుకు కృతజ్ఞత తెలిపారు.

ముఖ్యమంత్రి ఈమిల్లు ప్రారంభోత్సవం చేయాలని తాము పట్టుదలతో వున్నామని, శ్రీ బ్రహ్మానందరెడ్డి పట్టుకొన్నవస్తువు అభివృద్ధి చెందుకుందని శ్రీ పట్టాభి రామారావు అన్నారు.

శ్రీ బిక్కిన వెంకటరత్నం ప్రసంగం

మిల్లు డైరెక్టర్ల బోర్డు చైర్మన్ శ్రీ బిక్కిన వెంకటరత్నం ముఖ్యమంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడాదయినా కాకపోయినా రాష్ట్రానికి ఆయన అసాధారణమయిన సేవ చేశారని శ్రీ వెంకటరత్నం స్వాగత పత్రంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆసక్తి చూపుతున్నారని శ్రీ వెంకటరత్నం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తమ ఆహ్వానాన్ని ఆమోదించినందులకు శ్రీ వెంకటరత్నం కృతజ్ఞతా వ్యక్తపరిచారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి మాత్రమేగాక, మూడున్నరకోట్ల ఆంధ్రులకు సారథిఅని శ్రీ వెంకటరత్నం ప్రశంసించారు.

కపిశేశ్వరపురం జమీందార్ స్వర్గీయ బుచ్చి సర్వారాయుడుగారికి శ్రీ వెంకటరత్నం జోహార్లర్పించి ఆయన పేరిట కాకినాడలో టెక్స్‌టైల్స్ ఏ విధంగా స్థాపించబడినది వివరించారు. శ్రీ ఎన్. బి. పి. బి. కె, సత్యనారాయణరావు మిల్లును ప్రారంభించారని శ్రీ వెంకటరత్నం పేర్కొన్నారు.

తరువాత సర్వారాయ టెక్స్‌టైల్‌మిల్స్ ప్రాదుర్భావాన్ని వివరించారు. విజయనగరం మిల్స్ గురించి శ్రీ వెంకటరత్నం ప్రస్తావించి ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ ప్రాంతం అనువుగా వున్నదని చెప్పారు. 1962 డిసెంబర్ 11 వ తేదీన ఈమిల్లు స్థాపనకు తనపేరిట లైసెన్స్ వచ్చిందని, అయితే తరువాత ఈ కంపెనీకి బదిలీచేయడం జరిగిందని శ్రీ వెంకటరత్నం వివరీకరించారు.

సకాలంలో 32 లక్షల రూపాయలు ఋణం మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, శ్రీ వెంకటరత్నం కృతజ్ఞత తెలిపారు. ఈ మిల్లుకు 1963 ఏప్రిల్ 10 వ తేదీన విజయనగరం మునిసిపల్ మాజీచైర్మన్ శ్రీ ఎ. అప్పన్నదొర (ఎం. ఎల్. సి) శంకుస్థాపన చేశారని, ప్రముఖ ఇంజనీర్ శ్రీ భావరాజు సత్యనారాయణ తన సిబ్బంది సహాయంతో స్వల్పకాలంలో ఈ మిల్లు నిర్మించారని శ్రీ వెంకటరత్నం తెలిపారు.

విదేశాలనుంచి అవసరమయిన యంత్రాలు తెచ్చుకోడానికి అనుమతించిన కేంద్ర ప్రభుత్వానికి శ్రీ వెంకటరత్నం కృతజ్ఞత వ్యక్తపరిచారు. ఈ మిల్లులో ఎన్. ఎస్. 17, 22, 34 రకం నూలు తయారవుతుందని, పని ప్రారంభించిన తర్వాత 12 వేల కడుళ్ళతో అయిదు వేల బేళ్ళు తయారవుతాయన్నారు.

మరి 13 వేల కడుళ్ళకు ఇటీవల ప్రభుత్వం లైసెన్స్ మంజూరుచేసిందని శ్రీ వెంకటరత్నం తెలిపారు.

విదేశాలనుంచి అవసరమయిన యంత్రాలు తెచ్చుకోడానికి అనుమతించిన కేంద్ర ప్రభుత్వానికి శ్రీ వెంకటరత్నం కృతజ్ఞత వ్యక్తపరిచారు. ఈ మిల్లులో ఎన్. ఎస్. 17, 22, 34 రకం నూలు తయారవుతుందని, పని ప్రారంభించిన తర్వాత 12 వేల కడుళ్ళతో అయిదు వేల బేళ్ళు తయారవుతాయన్నారు.

మరి 13 వేల కడుళ్ళకు ఇటీవల ప్రభుత్వం లైసెన్స్ మంజూరుచేసిందని శ్రీ వెంకటరత్నం తెలిపారు.

సహకారం అందజేసిన వారందరికీ శ్రీ వెంకటరత్నం కృతజ్ఞత తెలిపారు.

హిందీ విశారద శ్రీ ఉల్లి అప్పలనరసయ్య ముఖ్యమంత్రికి హిందీలో పద్య రత్నాలు వ్రాసి సమర్పించారు, మిల్లు, దాని ఉపయోగంపైన కూడా పద్యాలు సమర్పించారు.

శ్రీ ఎన్. బి. పి. చలపతిరావు సందేశాలు చదివారు. ఉత్సవం జయప్రదం కావాలని డాక్టర్ రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కేంద్ర కార్మిక మంత్రి, పలువురు ఇతర మంత్రులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

పోలీస్ డిప్యూటి సూపరింటెండెంట్ శ్రీ ఎన్. రాధాకృష్ణమూర్తి పర్యవేక్షణ కింద పోలీసులు చక్కగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి సాయంత్రం బయలుదేరి విశాఖపట్నం వెళ్ళారు.

విజయనగరంలో "బాపు" చిత్రకళా ప్రదర్శన ప్రారంభం

విజయనగరం, జనవరి 12 — ప్రఖ్యాత చిత్రకారులు శ్రీ "బాపు" చిత్రకళా ప్రదర్శనం స్థానిక నెహ్రూసాంస్కృతిక సమితి ఆధ్వర్యాన కోట రౌండ్‌మహల్‌లో 13 నుంచి 15 వ తేదీవరకు నిర్వహించబడుతున్నది.

శాసన సభ్యులు శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షతన ప్రసిద్ధ చిత్రకారులు శ్రీ అట్యాకుల పైడిరాజు ఈ ప్రదర్శనను ప్రారంభిస్తారు.

ప్రతి రోజు ఉదయం తొమ్మిదినుంచి 12 గంటల వరకు, సాయంత్రం మూడు నుంచి ఏడు గంటల వరకు ప్రదర్శనను ప్రజలు తిలకింపవచ్చు.

కేరళలో శ్రీ కామరాజ్ పర్యటన

13 వ తేదీన ప్రారంభం

ఎర్నాకుళం, జనవరి 12— కేరళ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున జరిగే ప్రచారంలో పాల్గొనే నిమిత్తం ఈనెల 13 వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ యిక్కడకు రాగలరని తెలుస్తున్నది.

ఆయన కేరళ రాష్ట్రంలో మూడు రోజుల పాటు పర్యటిస్తారు.

ఈ పర్యటనలో ఆయన క్యాలికట్, తిరువేంద్రం సందర్శిస్తారని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వి. బావా తెలిపాడు.

పోతే యీ నెల తొమ్మిదవ తేదీ నుంచి అల్వేలో జరుగుతున్న ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశం నిన్న వాయిదా పడింది. తిరిగి 13 వ తేదీన ఈ సమావేశం జరుగుతుంది. శ్రీ కామరాజ్ కూడా ఆ సమావేశంలో పాల్గొనగలరని భావిస్తున్నారు.

రాష్ట్ర శాసన సభకు పోటీ చేయవలసిన కాంగ్రెసు అభ్యర్థుల జాబితాకు ఎన్నికల సంఘం యింకా తుది రూపమీయలేదని బావా చెప్పాడు. ఇందుకు మరి మూడు రోజులు పట్టగలదన్నారు.

కేరళ కాంగ్రెస్ ఎన్నికల సంఘం

కొట్టాయం, జనవరి12—కేరళలో తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు ఏర్పాటుచేసిన పార్టీ (కేరళ కాంగ్రెసు) నిన్న 17 మంది సభ్యులతో ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ కె.ఎం. జార్జి దీనికి చైర్మన్‌గా వుంటారు.

ఈ ఎన్నికల సంఘంలో తిరుగుబాటు వర్గానికి చెంది నలుగురు మాజీ శాసన సభ్యులు కూడా వున్నారు.

స్వతంత్రపార్టీ నిర్ణయం

మద్రాసు, జనవరి 12— కేరళ రాష్ట్ర అసెంబ్లీకి వచ్చే మార్చిలో జరగనున్న ఎన్నికలలో పోటీచేయాలని స్వతంత్రపార్టీ నిర్ణయించింది.

ఎన్నికలలో పోటీచేయడానికి తమకు అనుమతి నివ్వవలసిందిగా కేరళపార్టీ చేసిన విజ్ఞప్తిని స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు ఆమోదించింది.

కేరళకాంగ్రెస్ రూపొందించిన అభ్యర్థుల జాబితాను ఆమోదించే నిమిత్తం శ్రీ సి. రాజగోపాలాచారి, ప్రొఫెసర్ ఎన్. జి. రంగా, శ్రీ ఎం. ఆర్. మసానీగార్లతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

బరౌనీ పెట్రోలు కర్మాగారం

టి. టి. కె, అశోక్ మెహతాల సందర్శన

బెగుసరై జనవరి 12— కిందటి జూలై నెలలో ఉత్పత్తి ని ప్రారంభించిన బరౌనీ పెట్రోలు పరిశుద్ధి కర్మాగారం (ప్రభుత్వ రంగంలోనిది) సాధించిన అభివృద్ధి ని స్వయంగా పరిశీలించే నిమిత్తం నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి కృష్ణమాచారి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతాలు ఈ కర్మాగారాన్ని సందర్శించారు.

ప్లానింగ్ కమిషన్ కార్యదర్శి శ్రీ టి. పి. సింగ్, ప్లానింగ్ విషయాలలో ప్రభుత్వ సలహాదారు శ్రీ బి. ఎస్. నాథ్, బీహారు పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ ఆర్. నాథ్‌లుకూడా వీరి వెంట వున్నారు.

కార్మాగారక జనరల్ మేనేజర్ శ్రీఎస్.కె. మల్లిక్ వీరికి కర్మాగారంలోని వివిధ విభాగాలను చూపించారు.

బరౌనీ, బెగుసరై ప్రాంతాలలో పెట్రోకెమికల్ పరిశ్రమలను, ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించడానికిగల అవకాశాలను గురించికూడా టి. టి. కె, అశోక్ మెహతాలు పరిశీలన జరిపారు.

బరౌనీ పెట్రోలు కర్మాగారం విస్తరణ

రష్యాతో ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 12—బరౌనీ పెట్రోలు పరిశుద్ధి కర్మాగారాన్ని విస్తరించేయడానికై 1540 టన్నుల మేరకు పరికరాలను అందజేయడానికి నిన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు, రష్యా ఎగుమతుల సంస్థకు మధ్య ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందాన్ని పురస్కరించుకొని ఈ కర్మాగారం విస్తరణ కృషిలో సోవియెట్ నిపుణులు సహకరిస్తారు.

ముందుగా దేశంలో తయారయ్యే సరకులను పూర్తిగా వినియోగించుకొనడానికి ఏర్పాట్లు జరిపిన తర్వాతనే రష్యాకు పరికరాల దిగుమతికి ఒప్పందం జరిగింది.

ఈ విస్తరణకు మొత్తం 276 లక్షలు ఖర్చుకాగలదని అంచనా వేశారు.

దీనితో రష్యా అందజేసే పరికరాలకు, సాంకేతిక సహాయానికి 73.29 లక్షలు వ్యయం కాగలదు.

జాతి కార్మికుల రెండవ వేజ్ బోర్డు ప్రథమ సమావేశం ఈ నెల 23,24 తేదీలలో మద్రాసులో జరుగుతుందని కోయంబత్తూరు వార్త.

గ్రామీణ విద్యా సంస్థల హోదా పెంపుదల

కేంద్రం నిర్ణయించినట్టు శ్రీ చాగ్లా ప్రకటన

వార్ధా, జనవరి 12—

దేశంలో పద్నాలుగు గ్రామీణ సంస్థలున్నా గ్రామాలలో విద్యాభివృద్ధి సంతృప్తికరంగా లేదని తాను అంగీకరిస్తున్నట్టు కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా నేడు చెప్పారు.

ఇక్కడికి సమీపంలోని విపారివద్ద గ్రామీణ సంస్థలో తొలి స్నాతకోపన్యాస మిస్తూ వ్యవసాయ పద్ధతులను అభివృద్ధి పరచే నిమిత్తం గ్రామాలకు తిరిగి వెళ్ళగోరే విద్యార్థులను ఈ సంస్థలు అంతగా ఆకర్షించలేదని, అందువల్లనే గ్రామాలలో విద్యాభివృద్ధి మందకొడిగా సాగుతున్నదని అన్నారు.

ఇలాంటి సంస్థ నుంచి బయటకు వెళ్ళే ప్రతి విద్యార్థి నవ భారత నిర్మాణానికి గ్రామ ప్రాంతాలలో జరిపే కృషికి మూలస్థంభంగా వుండాలన్నది తన అభిప్రాయమని ఆయన అన్నారు.

ఇక్కడ కోర్సును పూర్తి చేసినవారు వ్యవసాయానికి కట్టుబడివుండి, ఆ రంగాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేయాలని ఈ సంస్థ కోరవచ్చునన్నారు.

ఈ సంస్థల నుంచి పొందే డిప్లమా స్థాయి తక్కువదన్న భావంతోచాలామంది విద్యార్థులు వీటిలో చేరడం లేదని, అందువల్ల ఈగ్రామీణ సంస్థల హోదాను మార్చివేయాలని కేంద్రం నిర్ణయించినదని చాగ్లా అన్నారు.

గ్రామీణ విద్యా సంస్థల హోదా పెరగగలదని ఆయన విశదం చేశారు.

దేశంలో మూడు "డీన్" యూనివర్శిటీలను నెలకొల్పి ఈ సంస్థలను వాటికి అనుబంధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కూడా ఆయన చెప్పారు.

వాటిని ఉత్తర మండలంలో ఒకటి, దక్షిణ మండలంలో ఒకటి, పశ్చిమ మండలంలో ఒకటి నెలకొల్పనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

అయితే ఎక్కడెక్కడ నెలకొల్పేది మాత్రం వివరించలేదు.

ఈ పథకం ఆచరణలోకి వస్తే ఇతర విశ్వ విద్యాలయాలకు గల హోదాయే వాటికి కూడా వుండగలదన్నారు.

ఈ గ్రామీణ విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాలను పెంపొందించడం అవసరమని చాగ్లా అన్నారు.

20 మంది పట్టభద్రులకు డిప్లమా సర్టిఫికెట్లు ప్రదానం చేసిన తర్వాత శ్రీ చాగ్లా వారినుద్దేశించి మాట్లాడుతూ మూడు అంశాలు గల కార్యక్రమాన్ని వారి ముందుంచాడు.

గ్రామ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ రంగంలోని అధునిక విషయాలను బోధించడం ద్వారా వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడానికి యత్నించడం, ఆహార సమస్య పరిష్కారానికి నీడగా జనాభా పెరుగుదల నిరోధాన్ని గురించి, కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేయడం, నిరక్షరాస్యత నిర్మూలనకు పాటుపడడం ఈ కార్యక్రమం.

కాశ్మీర్ విమోచనకు గెరిల్లా పద్ధతి యుద్ధం

పాక్ కొండజాతి నాయకుని అభిలాష

కరాచీ, జనవరి 12—ఇండియా "ఆక్రమణ" నుంచి కాశ్మీర్ రాష్ట్రానికి విముక్తి కలిగించడానికి గెరిల్లా పోరాటంలో శిక్షణ పొందిన 25 లక్షల మంది కొండజాతి వారికి తాను నాయకత్వం వహించగలనని ఒక కొండజాతి నాయకుడు పేర్కొన్నాడు.

మాలిక్ ఎస్పిన్‌గల్ అనే ఈ కొండజాతి నాయకుడు ముజఫరాబాద్‌లో ప్రసంగిస్తూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడానికి ఇండియా చేసే సంకల్పాన్ని వమ్ము చేయడానికి ఈ కొండజాతివారు సిద్ధంగా వున్నట్టు చెప్పారు.

ఈ కృషికి అంతరాయం కలిగించకుండా తాము కాశ్మీర్‌లో ప్రవేశించడానికి అనుమతించవలసిందని ఆయన పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరాడు.

శ్రీ సాంబశివరావు నిరశనదీక్ష

20 పైసల తగ్గుదల : ప్రమాద స్థితిపై ప్రభుత్వానికి ప్రముఖులచే తంతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జనవరి 12 — గుడివాడ తాలూకా జమీ దగ్గుమిల్లి గ్రామంలో అరవ తరగతి ఏర్పాటుకు ఇచ్చిన అనుమతిని రద్దుచేస్తూ గుడివాడ పంచాయితీ సమితివారు తీసుకొనిన చర్యకు నిరసనగా, శ్రీ సీతాల సాంబశివరావు గత 12 రోజులుగా చేస్తున్న నిరాహారదీక్ష కొనసాగుతున్నది.

శ్రీ సీతాల సాంబశివరావు ఇప్పటికి 20 పౌన్లు బరువు తగ్గారు. బలహీనంగా వున్నారు

పలువురు పురప్రముఖులు శ్రీ సాంబశివరావు ప్రాణాల

శ్రీ ఎ. కె. గోపాలన్‌కు సమర్పించిన విరాళం

గూఢచారి చర్యలకోసం చైనీస్ ఏజంట్లు అందజేసినదని ఎ.ఐ.సి.సి. సభ్యుని ఆరోపణ

తిరువేంద్రం, జనవరి 12—

అతివాద కమ్యూనిస్టుల ఆధ్వర్యాన మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ షష్టిపూర్తి సందర్భంగా ప్రజల నుంచి లక్ష రూపాయలు విరాళాలు వచ్చినట్టు శ్రీ నంబూద్రిపాద్ చేసిన ప్రకటనను ఎ. ఐ. సి. సి. సభ్యుడు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ మాజీప్రధాన కార్యదర్శి శ్రీ కె. గోపాలన్ నిన్న సవాల్ చేస్తూ ఆ డబ్బు గూఢచారి చర్యల నిమిత్తం చైనీస్ ఏజన్సీ నుంచి అందినది కాదని రుజువు చేయవలసిందిగా సూచించారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ దేశద్రోహ చర్యలను కొనసాగిస్తున్నదన్న ఆరోపణను కేంద్రప్రభుత్వం ఋజువుచేయగలిగితే తాను ఆ పార్టీని విడిచిపెట్ట గలనని నంబూద్రిపాద్ ప్రకటించారని, దానిపై తాను తీసవాల్ చేస్తున్నానని కె. గోపాలన్ అన్నారు.

గూఢచారి చర్యల నిమిత్తం చైనీస్ ఏజన్సీ నుంచి లభించిన సొమ్మును బయటకు తీయడానికి తాము యిది గోపాలన్‌కు కానుకగా వచ్చినట్టు పేర్కొనలేదన్న విషయాన్ని ముగ్గురు సభ్యులగల విస్పష్టక సంఘం ముందు నంబూద్రిపాద్ ఋజువు చేయగలిగితే తాను కాంగ్రెసుకు రాజీనామా విచ్చి ఆయన కిందవని చేయగలనని కె గోపాలన్ చెప్పారు.

కేరళలో అతివాద కమ్యూనిస్టులు సభలు, ఊరేగింపులు జరపడానికి, తమను బలపరిచే పత్రికలకు పెట్టుబడి పెట్టడానికి చాలా డబ్బు ఖర్చు పెడుతున్నారని గోపాలన్ ఆరోపించారు.

కేరళలోని ఏ జిల్లాలోను విరాళాలు వసూలు చేయడానికి అయ్యే ఖర్చులకు సరిపడేటంతగా కూడా నేడు అతివాద కమ్యూనిస్టులకు విరాళాలు లభించలేవని తనకు తెలుసునని ఆయన అన్నారు.

కేరళ అతివాద పార్టీ ప్రధాన కార్యదర్శిగా నంబూద్రిపాద్ ఎన్నిక

ఎర్నాకుళం, జనవరి 12—రక్షణ నిబంధనల కింద ప్రస్తుతం నిర్బంధంలో వున్న శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ కేరళ అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ నంబూద్రిపాద్ ఎన్నికయినారు.

ప్రతిపక్షాల సమైక్య సంఘటన

శ్రీ నంబూద్రిపాద్ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ కేరళ ఎన్నికల సందర్భంలో యునైటెడ్ ఫ్రంట్‌కు, నామినేషన్లపై చర్చలు సంపాదించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

కమ్యూనిస్టు అతివాద, మితవాద పక్షాలతో సీటుల పంపకాలు ఈ ఎన్నికలలో యునైటెడ్ ఫ్రంటు గెలిచి అధికారానికి వస్తే తగిన కార్యక్రమాన్ని రూపొందించి, అమలు జరపడంలో బాటి మధ్య పూర్తిగా ఐకీభావం వుండగలదన్నారు.

యునైటెడ్ ఫ్రంటు అధికారానికివస్తే ప్రభుత్వాన్ని ఎలా నిర్వహించబడాలన్న విషయమై ఫ్రంటులోని అన్ని పార్టీలు ఒక అంగీకారానికి వచ్చినవని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

ఫ్రంటులోని వివిధ పార్టీల మధ్య స్థానాల కేటాయింపు విషయమై ఈ నెల 13 వ తేదీన తిరువేంద్రంలో జరిగే అడ్‌హాక్ కమిటీ సమావేశం చర్చించగలదన్నారు.

ఇబ్బందులుకొనే ధోరణిని అవలంబిస్తే ఈ సమస్య పరిష్కారం కాగలదని ఆయన వివరించారు.

అతివాద కమ్యూనిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడి ప్రారంభించినదని, ఈదాడిని ప్రభుత్వం ఉపసంహరించుకొనాలని, లేకపోతే ఈ దాడి ఇతర పక్షాలపై కూడా విస్తరించే రోజు రావచ్చునని నంబూద్రిపాద్ తెలిపారు.

రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసిన అతివాద కమ్యూనిస్టుల విడుదలకు తమపార్టీ ఆందోళన సాగించగలదని, న్యాయశాస్త్ర రీత్యా చర్యలతో సహా ఇతర మార్గాలను కూడ అవలంబించగలదని ఆయన అన్నారు

శ్రీ ఎ. కె గోపాలన్ షష్టిపూర్తి సందర్భంలో విరాళాలు వచ్చినట్టు ప్రకటించిన లక్ష రూపాయలు చైనీస్ ఏజంట్ల నుంచి లభించినదని ఎ. ఐ. సి. సి సభ్యుడు కె. గోపాన్ చేసిన ప్రకటనను నంబూద్రిపాద్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన సమాధానమిస్తూ ఎ. కె, గోపాలన్‌తోసహా అతివాద కమ్యూనిస్టుల సందరినీ విడుదలచేసి, దేశంలో పర్యటించడానికి గోపాలన్‌కు అనుమతి యిస్తే ఆ విధి ఎలా సేకరించబడిందో రక్షణలతో సహా తాముచూపగలమన్నారు.

కేరళలో కాంగ్రెస్ ఓటమి తథ్యమని, యునైటెడ్ ఫ్రంటు అధికారానికి రాగలదని, వాతావరణం యింతకు తగినట్టు వున్నదని కూడా ఒక ప్రకటనలో నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

కేరళ ఎస్. ఎస్. పి. కమిటీ సమావేశం

ఎర్నాకుళం, జనవరి 12— కేరళ సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ కమిటీ సమావేశం మొన్న ఇక్కడ జరిగింది.

ఎన్నికలలో పోటీ చేయడానికి నిర్ణయించదగు అభ్యర్థుల విషయమై జిల్లా పార్టీ సంఘాల నివేదికలను ఈ సమావేశం పరిశీలించింది.

వివిధ నియోజక వర్గాలలో పార్టీకిగల విజయావకాశాల గురించి తిరిగి పరిశీలన జరిపి, సమగ్రమైన నివేదికను సమర్పించే నిమిత్తం జిల్లాకు ఒక్కొక్కరు చొప్పున కొమ్మిదిమంది జిల్లాల పార్టీ ప్రతినిధులను నియమించింది.

శ్రీ నంబూద్రిపాద్ ఎన్నికల ప్రసంగం

తమ పార్టీపైచేసిన ఆరోపణలు నిరాధారమైనవని రుజువుచేస్తారట

త్రిచూరు, జనవరి 12—అతివాద కమ్యూనిస్టు పార్టీ దేశ విద్రోహ చర్యలకు పాల్పడినట్టు, దేశంపట్ల అపచేయతతో వ్యవహరిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా నిరూపించగలిగితే తాను పార్టీ నుంచి వైదొలగ గలనని శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ మొన్న ప్రకటించారు.

అవకాశమిస్తే తనపార్టీపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని తాను రుజువు చేయగలనని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

శ్రీ నంబూద్రిపాద్ ఈ జిల్లాలో పార్టీ ఎన్నికల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, తమ పార్టీపై చేసిన ఆరోపణలు "వట్టి అబద్ధాలు పుట్టు" అని, ఎన్నికలు జరుగుతున్న సమయంలో కేరళ ప్రజల మనస్సులలో గందరగోళాన్ని సృష్టించడానికే అని ఉద్దేశించబడినవని అన్నారు.

ఇండియాలో రక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలోని వివిధ జైళ్ళలో డిటెన్షన్‌లో వుంచబడిన కమ్యూనిస్టు నాయకుల కుటుంబ సభ్యులకు జీవనభృతి అలవెన్సును చెల్లించాలని కేరళ ప్రభుత్వాన్ని శ్రీ నంబూద్రిపాద్ అభ్యర్థించారు.

ఇటీవల ధోల్పూరు కింగ్‌జార్జి స్కూలును రక్షణమంత్రి శ్రీ చావన్ సందర్శించి ఆ స్కూలు వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాలను తిలకిస్తున్నప్పటి ఫొటో

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా జోక్యం

అక్కడ యుద్ధం కొనసాగడానికి కారణమని బెర్ట్రాండ్ రస్సెల్ ప్రకటన

యుద్ధ నివారణకు తక్షణ చర్యలు గైకొనాలని బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు విజ్ఞప్తి

లండన్, జనవరి 12—

దక్షిణ వియత్నామ్‌లో యుద్ధం సమసిపోవడానికి సాధ్యమైనన్ని చర్యలు గైకొనవలసిందిగా బెర్ట్రాండ్ రస్సెల్ ప్రభృతులు బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు విజ్ఞప్తి చేశారు.

బెర్ట్రాండ్ రస్సెల్, బెంజమిన్ బ్రెకెన్, డేమ్ సైబిల్, థార్న్‌డైక్ (నటి) మరి ఇరవై మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని ప్రధాని విల్సన్‌కు సమర్పించారు.

ఈ లేఖలో క్రింది విధంగా పేర్కొన్నారు:

"దక్షిణవియత్నామ్ వ్యవహారాలలో అక్రమంగా అమెరికా జోక్యం చేసుకుంటున్న కారణంగానే అక్కడ యుద్ధం కొనసాగుతున్నదని మేము నమ్ముతున్నాము

"వియత్నామ్ తాత్కాలికమైన, సమైక్యాన్ని సాధించే నిమిత్తం కొత్తగా అంతర్జాతీయ సమావేశాన్ని జరపడానికి బ్రిటన్ తీవ్ర కృషి చేయాలని కోరుతున్నాము."

దక్షిణ వియత్నామ్‌లో విద్యార్థుల సమ్మె

సైగాన్ జనవరి 12. దక్షిణవియత్నామ్‌లోని హ్యూ, కాంగ్‌టీ నగరాలలో విద్యార్థులు నిన్నటినుంచి సమ్మె ప్రారంభించారు.

ఈ రెండునగరాలలోను దుకాణాలు, పాఠశాలలు, ఇతర వ్యాపారసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడినవి.

బస్సులు, కార్లు, స్కూటర్లు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుగల బ్యానర్లతో ఊరేగినవి.

కొన్ని కార్లలో ప్రదర్శకులు లౌడ్‌స్పీకర్లు పెట్టుకొని ప్రధాని ట్రాన్‌వాన్ హాంగ్‌పై వ్యతిరేక ప్రచారం కొనసాగించారు.

హ్యూ నగరంలోని అమెరికా సమాచార కేంద్రం ముందు విద్యార్థులు ప్రదర్శన జరిపారని, ఈ సందర్భంలో ఎట్టి సంఘటనలు జరగలేదని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

సముద్రతీర పట్టణమైన దనాంగ్‌లో కూడా నిన్న విద్యార్థులు సమ్మెచేశారు.

ప్రధాన మంత్రి బౌద్ధమత వ్యతిరేకి అని, అందుచేతనే బౌద్ధమతానికి కేంద్రాలైన నగరాలలో విద్యార్థులు సమ్మె ప్రారంభించారని తెలియవచ్చింది.

బౌద్ధమత వ్యతిరేకవిధానాలను నిరసించేనిమిత్తం బౌద్ధులందరు సిద్ధంగా వుండాలని బౌద్ధమత పీఠాధిపతి థిచ్‌టామ్ చా నిన్న నొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం బౌద్ధమత వ్యతిరేక విధానాన్ని ఇంకా కొనసాగిస్తూనే వున్నదని ఆయన అన్నారు.

20 మంది ప్రభుత్వ సైనికుల మృతి

ఇక్కడకు 135 కిలో మీటర్ల దూరంలో గల పాంగ్‌పూగ్‌కు సమీపంలోని బిన్‌హివద్ద వియట్ కాంగ్ దళాలకు, ప్రభుత్వ సైనిక దళాలకు మధ్య జరిగిన పోరాటంలో 20 మంది ప్రభుత్వ సైనికులు మరణించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

సైగాన్‌కు నైరుతి దిశలోని రెండు ప్రాంతాలలో గత శని, ఆదివారాలలో జరిగిన సంఘర్షణలలో ప్రభుత్వ సైనికులు పదకొండు మంది, వియట్ కాంగ్ గెరిల్లాలు నలుగురు మరణించారని సమాచారం చేరింది.

సమితికి బకాయిల చెల్లింపు సమస్య

ఆఫ్రో-ఆసియన్ వర్గంచే కొత్త ప్రతిపాదన: రష్యా, అమెరికా, ఫ్రాన్సులకు నివేదన

న్యూయార్క్, జనవరి 12—

సమితికి బకాయిల చెల్లింపు సమస్యకు పరిష్కారాన్ని సూచిస్తూ ఆఫ్రో-ఆసియన్‌వర్గం తనకు అందజేసిన ప్రతిపాదనను సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ ఈ వివాదంతో సంబంధంగల దేశాలకు పంపించారు.

సమితి ప్రధాన కార్యదర్శి, ప్రతివిధి ఒకరుపై విషయాన్ని నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఆఫ్రో-ఆసియన్ వర్గం ఊథాంట్‌కు సమర్పించిన మెమొరాండాన్ని అమెరికా, రష్యా, ఫ్రాన్సు, బ్రిటన్, బకాయిల చెల్లింపు వివాదంతో సంబంధంగల ఇతర దేశాలకు పంపించారని ఆయన తెలిపారు. ఈ దేశాలవారు, ఈ ప్రతిపాదన విషయంలో తమ వైఖరిని ఈ వారంలోనే తెలుపగలరనికూడా భావిస్తున్నామన్నారు.

ఆఫ్రో-ఆసియన్ వర్గం తరపున అల్జీరియా ప్రతివిధి శేషిక్‌బాబ్‌బౌరా గత డిసెంబర్ 30 వ తేదీన ఊథాంట్‌కు పై మెమొరాండాన్ని సమర్పించారు.

సమితి ప్రణాళికలోని 19 వ ఆర్టికల్ నిబంధనలో నిమిత్తం లేకుండా జనరల్ అసెంబ్లీ ఈ నెల 18 వ తేదీ నుంచి మామూలు వోటింగు తీసుకునే పద్ధతిలో తిరిగి సమావేశమై తన కార్యక్రమాలను కొనసాగించాలని ఆఫ్రో-ఆసియన్ వర్గం తన మెమొరాండంలో ప్రతిపాదించింది.

సమితి కార్యాలయంవల్ల అమెరికాకు లాభం

వాషింగ్టన్, జనవరి 12—న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వున్నందువల్ల అమెరికా దానిమంచి పన్నుల ద్వారా విపరీతమైన లాభం పొందుతున్నదని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" చేసిన ఆరోపణ నిజం కాదని ఇక్కడ అధికారవర్గాల వారు త్రోసిపుచ్చారు.

సమితి కార్యాలయం న్యూయార్క్‌లో వున్నందువల్ల అమెరికా సాలీనా 400 లక్షల డాలర్ల లాభం పొందుతున్నదని "ప్రావ్దా" వ్రాసింది.

శాసనసభల అధ్యక్షుల సమావేశం

నెహ్రూ నిర్యాణానికి సంతాప తీర్మానం

బొంబాయి, జనవరి 12— నిన్న ఇక్కడ ప్రారంభమైన శాసన సభల అధ్యక్షుల సమావేశం జవహర్‌లాల్ నెహ్రూ నిర్యాణానికి సంతాపం వెలిబుచ్చుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సమావేశం లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ అధ్యక్షతన ప్రారంభమైనది.

నెహ్రూ మృతికి ఈసమావేశం సంతాపం వ్యక్తంచేస్తూ, నెహ్రూ తన జీవిత సర్వస్వాన్ని అంకితంచేసిన స్వజాత్యైక్య లక్ష్యాల సాధనకు తీవ్ర కృషి సాగించాలని తీర్మానించింది.

తర్వాత శాసన సభల హక్కుల విషయంలో సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయం దృష్ట్యా శాసన సభల అధ్యక్షులు గైకొనవలసిన చర్యలను గురించి ఈ సమావేశం చర్చించింది.

నిన్న సాయంత్రం ఈ సమావేశంలో పాల్గొన్న వారి గౌరవార్థం సర్దార్ హుకుంసింగ్ విందు చేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వారికి మహారాష్ట్ర శాసన సుందరి అధ్యక్షురాలు శ్రీ వి.ఎస్. పాగే స్వాగతం చెబుతూ శాసనసభల హక్కులకు పరిరక్షించే నిమిత్తం అఖిల భారత పార్లమెంటరీ వర్గీనును ఏర్పాటు చేయడం అవసరమన్నారు.

శాసన సభ్యుల అధికారతకు భంగం జరిగేటట్టు అప్పుడప్పుడు బహిరంగంగాను, ఇతర రీతులు కూడా ప్రభుత్వం వ్యవహరించడం దృష్ట్యాను, న్యాయ శాఖ కూడా తనదే అధికారత అని నిరూపించడానికి యత్నిస్తున్నందుకును ఇది అవసరమని ఆయన అన్నారు.

తిరువేంద్రంలో ఉపాధ్యాయుల సమ్మె

తిరువేంద్రం, జనవరి 12 — నగరంలోని దాదాపు 70 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులలో అధిక సంఖ్యాకులు నిన్న "బోధన నిలుపుదల" సమ్మె జరిపారు.

పే కమిషన్ నియమించాలని, నెలకు 25 రూపాయల చొప్పున తాత్కాలిక సహాయాన్ని మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా సమ్మె జరపాలని ప్రభుత్వ ప్రాథమికోపాధ్యాయుల సంఘం వారు విజ్ఞప్తి చేశారు.

ద్రవిడ మున్నేట్రకజగం విచ్ఛిన్నకర ధోరణి

మద్రాసు ముఖ్యమంత్రి విమర్శ

మద్రాసు, జనవరి 12 — హిందీకి అధికార భాషగా ప్రవేశపెట్టడంవల్ల తమ వ్యతిరేకతను ప్రకటించడానికి యీ సంవత్సరం రిపబ్లిక్ దినాన్ని సంతాపదినంగా జరపాలని ద్రవిడ మున్నేట్ర కజగంవారు చేసిన నిర్ణయం దేశవిచ్ఛిన్నకరమైనదని మద్రాస ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం విమర్శించారు.

నిన్నటి రోజున పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ భక్తవత్సలం ద్రవిడ మున్నేట్ర కజగంవారు రిపబ్లిక్ దినాన్ని పవిత్రంగా భావించడంలేదని, దేశ స్వాతంత్ర్యంపట్ల వారికి ఏమాత్రం గౌరవం లేదన్నారు.

దేశ విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలపడానికి వెళ్ళదీయని ద్రవిడమున్నేట్ర కజగం వంటి ప్రతి పక్షాన్ని కలిగివుండడం దురదృష్టమని శ్రీ భక్తవత్సలం అన్నారు.

దక్షిణాదివారు హిందీని భక్తితో ఉత్సాహంగా నేర్చుకున్నారని కేంద్ర పరిపాలన యంత్రాంగంలో హిందీయే అధికార భాషగా వున్నట్టయితే తాముబాధ్యతను నిర్వహించలేమని దక్షిణాదివారు భావిస్తున్నారని శ్రీ భక్తవత్సలం చెప్పారు.

ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఇంగ్లీషును కూడా అధికార భాషగా హిందీకోపాటు కొనసాగించడం లేకుండా కొనసాగించడానికి అంగీకరించారని శ్రీ భక్తవత్సలం వివరించారు.

కేంద్రమంత్రి శ్రీ సిన్హా ఎన్నికపై దరఖాస్తు

ఎలెక్షన్ ట్రిబ్యునల్ త్రోసివేత

పాట్నా, జనవరి 12—సమస్తిపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోకసభకు శ్రీ సత్యనారాయణ సిన్హా(కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి) ఎన్నిక చెల్లనేరదని స్వతంత్ర పార్టీకి చెందిన శ్రీ ఆర్. పి. చౌధరి పెట్టకున్న దరఖాస్తును ఎలెక్షన్ ట్రిబ్యునల్ త్రోసివుచ్చింది.

ఎన్నిక సమయంలో పెక్కు అక్రమాలు జరిగినట్టు దరఖాస్తుదారుడు తన దరఖాస్తులో తెలిపారు.

దరఖాస్తుదారుడు ప్రతివాదికి ఇచ్చులక్రింద రెండువేల రూపాయలు ఇచ్చుకొనాలని కూడా న్యాయస్థానం తన తీర్పులో పేర్కొన్నది.

ప్రత్తి గింజల రవాణా నిషేధం

గుజరాత్ ప్రభుత్వం ఉత్తర్వు

అహమ్మదాబాద్, జనవరి 12—ప్రత్తి గింజల వరపరాను, పంపిణీని, వాణిజ్యాన్ని క్రమబద్ధం చేస్తూ రక్షణ నిబంధనల కింద గుజరాత్ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

జనవరి రెండవ తేదీ నుంచి ఈ ఉత్తర్వు అమలులోకి వచ్చింది.

గుజరాత్ నుంచి ప్రత్తి గింజలను ఇతర రాష్ట్రాలకు రవాణా చేయడాన్ని గూడా ఈ ఉత్తర్వు నిషేధిస్తున్నది.

ఎవరైనా అలా ఎగుమతి చేయదలిస్తే ముందుగా పర్మిట్ పొందాలి.

ఈ ఉత్తర్వు అమలుకు వచ్చేనాటికి ఐదు టన్నులకు పైగా ప్రత్తిగింజలు తమ వద్ద నున్నవారు ఆ విషయాన్ని ప్రకటించాలని ఈ ఉత్తర్వు ఆదేశిస్తున్నది.

మరుగుతున్న చెరకు రసంలోపడి ఇద్దరు పిల్లల దుర్మరణం

పోర్‌బందర్, జనవరి 12— ఇక్కడకు 18 మైళ్ళ దూరంలోవున్న మొకార్ అనే గ్రామంలో మరుగుతున్న చెరకురసం బానలో ప్రమాదవశాత్తు ఇద్దరు పిల్లలుపడి మరణించినట్టు నిన్న ఇక్కడకు సమాచారం చేరింది.

తొమ్మిదేళ్ళ బాలిక, మేడాది వయస్సుగల పసిబాలుని (తమ్ముడు) ఎత్తుకుని వంకుతున్న బెల్లపు రసాన్ని చని చూడడానికి దాని సమీపానికి వెళ్ళినదని ప్రమాదవశాత్తు దానిలో పడిందని. పసిబాలుడు అక్కడి కక్కడే మరణించగా, బాలిక ఆసుపత్రిలో మరణించినదని పై సమాచారం తెలుపుతున్నది.

బడుగు దేశాలకు బ్రిటన్ ఆర్థిక సహాయం

ఇకముందు పెద్దయెత్తున చేయలేదని బ్రిటిష్ మంత్రిణి బార్బారాకాసిల్ వివరణ

ఢాకా, జనవరి 12—

తమ దేశం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నందువల్ల అది బడుగు దేశాలకు ఆర్థిక సహాయాన్ని ఇతోధికంచేసే పరిస్థితిలో లేదని బ్రిటిష్ విదేశ సహాయశాఖ మంత్రిణి శ్రీమతి బార్బారా కాసిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీమతి కాసిల్ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, బడుగుదేశాలకు పెట్టుబడుల రూపంలో పెద్ద మొత్తాలను బ్రిటన్ సహాయం చేయజాలదని. దానికిబదులు సహాయకార్యక్రమాన్ని మరింత పటిష్టంచేసే విధానాన్ని లేబరు ప్రభుత్వం అనుసరించగలదని పేర్కొన్నారు.

సహాయంపొందని దేశాలకు విశేష ప్రయోజనాలు చేకూరేవిధంగా వుండేటట్టు బ్రిటన్ ఆర్థిక సహాయం వుండగలదని ఆమె తెలిపారు.

తాను, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, తదితర పాకిస్తాన్ నాయకులతో జరిపిన చర్చలలో కాశ్మీర్, మలేసియావల్ల పాక్ వైఖరితో సహా ఇతర రాజకీయ సమస్యలు కూడా ప్రస్తావనకు వచ్చినట్టు కొన్ని పాకిస్తాన్ పత్రికలలో వచ్చిన వార్తలు నిజంకావని ఆమె పేర్కొన్నారు.

ప్రస్తుతం మలేసియాకు అందజేస్తున్నట్టు, అవసరమైతే పాకిస్తాన్‌కు కూడా బ్రిటన్ సైనిక సహాయాన్ని అందజేయగలదా అని ఒక విలేకరి ప్రశ్నించగా శ్రీమతి కాసిల్ సమాధానమిస్తూ "తప్పకుండా అందజేస్తుంది" అని చెప్పారు.

లేబరు ప్రభుత్వం వలస నిరోధకచట్టాన్ని కొనసాగిస్తుందా అని మరొక విలేకరి ప్రశ్నించగా, త్వరలో పూర్తికానున్న ఈ చట్టం కాలవ్యవధిని మరొక యేడాదిపాటు పొడిగించగలరని, వలస నిరోధకచర్యల విషయంలో ప్రభుత్వం అనుసరించే విధానాన్ని ఆ తర్వాత పునఃపరిశీలించగలరని ఆమె చెప్పారు.

సోషలిజం సాధనకు కార్యాచరణ అవసరం

శ్రీ వడ్డె శోభనాద్రి సూచన

విజయవాడ, జనవరి 12—కేవలం తీర్మానాలను ఆమోదించడం ద్వారా సోషలిజాన్ని సాధించజాలమని, అందుకు ప్రజలను విద్యావంతులుగాను, సుశిక్షితులుగాను చేయాలని కృష్ణా జిల్లా రైతు ప్రముఖులు శ్రీ వడ్డె శోభనాద్రి నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దుర్గాపూర్ కాంగ్రెస్‌లో దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికై ఆమోదించిన తీర్మానాలు సోషలిజం స్థాపనకు సత్వరంగా చేరడానికి దోహదం చేసేవిగా లేవని శ్రీ శోభనాద్రి అన్నారు.

బ్లాక్ మార్కెట్, అవినీతిపై విమర్శలు జరుగుతున్నాయేగాని ఆచరణలోఏమీ సాధించలేకపోతున్నారని వివరించారు.

గాంధిజీ దేశంలో ప్రతి ఒక్కరికీ తిండి, గుడ్డ, వసతి కలుగజేసే గ్రామరాజ్యం ఏర్పాటుచేయాలని ఆకాంక్షించారని, మన ప్రియతమ నాయకుడు స్వర్గీయ నెహ్రూ ప్రజల అభ్యున్నతికోసం కన్నకలలు వాస్తవరూపంలో పెట్టడానికి కృషిచేయకపోతే దేశభవిష్యత్తు మృగ్యంకాగలదని శ్రీ శోభనాద్రి హెచ్చరించారు.

దేశంలో ఆర్థిక అసమానత్వాలను రిద్దరించడానికి ఓటర్ల జాబితాలలో ఆస్తుల వివరాలు పేర్కొనాలని, అలాజరిగిన పక్షంలో గ్రామాలలో ఆస్తికలవారు, లేనివారు సమస్థితిగా జీవించడానికి ఒక కార్యక్రమం రూపొందించడానికి వీలుపడుతుందని సూచించారు.

సోషలిజాన్ని, మానవతా సిద్ధాంతాలను ప్రబోధించే సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని శ్రీ శోభనాద్రి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వృద్ధాప్యపు పెన్షన్‌లు మంజూరు చేసే విషయంలో ఆస్తిమినహా, ఇతర అంశాలు విడిచిపెడరాదని విజ్ఞప్తిచేశారు.

బెంగుళూరు టెలిఫోన్స్ ఫ్యాక్టరీ అభివృద్ధి

చతుర్థ ప్రణాళికలో తాత్కాలికంగా నిధుల కేటాయింపు

బెంగుళూరు, జనవరి 12—ప్రభుత్వ సంస్థ ఇండియన్ టెలిఫోన్స్ ఇండస్ట్రీస్‌కు చతుర్థ ప్రణాళికలో తాత్కాలికంగా రెండుకోట్ల 68 లక్షల రూపాయలను కేటాయించారని ఆ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఉమాశంకర్ తెలియజేశారు.

తంతి, తపాలాశాఖ అవసరాలను దృష్టిలో వుంచుకొని 20 లక్షల టెలిఫోన్‌లు, 16 లక్షల ఎక్స్‌ఛేంజి తీగలు, రు 55 కోట్ల విలువగల ట్రాన్స్ మిషన్ పరికరాలు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించాలని ఆయన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వివరించారు.

మైక్రోవేవ్ పరికరాలను ఈ సంస్థ అనతి కాలంలో సరఫరా చేయగలుగుతుందని, రక్షణశాఖ వినియోగార్థం ట్రాన్స్‌మిషన్ పరికరాలను తయారుచేస్తున్నదని శ్రీ శంకర్ అన్నారు.

మద్రాసు బీచ్ విల్లిపురం విభాగంలో విద్యుదీకరణ పనులు ప్రారంభించి నప్పుడు విద్యుచ్ఛక్తి సరఫరా అత్యాయిషీ పరికరాలను తయారుచేసి టెలిఫోన్స్ ఇండస్ట్రీస్ సంస్థ సరఫరా చేసిందని, ఇతర విభాగాల విద్యుద్దీకరణకు కూడా కావలసిన విద్యుచ్ఛక్తి సరఫరా అత్యాయిషీ పరికరాలను ప్రస్తుతం ఉత్పత్తిచేస్తున్నదని శ్రీ శంకర్ పేర్కొన్నారు.

తంతి, తపాలా శాఖ కార్యకలాపాలకు అవసరమయ్యే 3,500 రకాల పరికరాలను ఈ సంస్థ పరిశోధనలు జరిపి సమూనాలు తయారు చేసిందని ఆయన వెల్లడించారు. ఈ సంస్థ తయారుచేసిన పరికరాలకు విదేశాలలో మంచి గిరాకీ వున్నదని ఆయన పేర్కొన్నారు.

ఇండియా జనపనార వస్తువుల ఎగుమతుల అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 12—1964-65 ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది మాసాలలో ఇండియా నుంచి 122.67 కోట్ల రూపాయల విలువగల 605,900 టన్నుల జనపనార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి.

కిందటి సంవత్సరం అదే కాలంలో 106.78 కోట్ల విలువగల 601,800 టన్నుల జనపనార ఉత్పత్తులు ఎగుమతి చేయబడ్డాయి. అంటే నిరుటి కంటె ఈ సంవత్సరం ఎగుమతుల ద్వారా లభించిన రాబడి నూటికి 15 వంతులు అధిక మన్నమాట.

1963 నవంబర్‌లో 11.55 కోట్ల విలువగల జనపనార వస్తువులను ఎగుమతి చేయగా ఈ ఏడాదిలో ఒక్క నవంబర్‌లోనే 16.33 కోట్ల విలువగల వానిని ఎగుమతిచేశారు.

ప్రెస్ కౌన్సిల్ బిల్లు

కోయంబత్తూరు, జనవరి 12— ప్రెస్ కౌన్సిల్ బిల్లును పరిశీలించే నిమిత్తం ఏర్పాటైన పార్లమెంటు జాయింటు సెలక్ట్ కమిటీ ఈ నెల 20 వ తేదీన ఢిల్లీలో సమావేశమై అయిదు రోజులు చర్చలు జరుపగలదని సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నిన్న చెప్పారు.

ఈ కమిటీ తన నివేదికను పార్లమెంటు బడ్జెట్టు సమావేశంలో అందజేయగలదని కూడా ఆయన అన్నారు.

మంత్రివర్గ సభ్యుల సంఖ్య

తక్కువగానే వుండాలని శ్రీమతి సుచేత కృపలానీ అభిప్రాయం

లక్నో, జనవరి 12—పరిపాలనా నిర్వహణకు తక్కువమంది సభ్యులతో కూడిన మంత్రివర్గం వుండాలన్నదే తన అభిలాష అని అయితే అది సమర్థమయిన మంత్రివర్గంగా వుండాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేత కృపలానీ నిన్న చెప్పారు.

దుర్గాపూర్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆమె ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పెద్ద మంత్రివర్గం అనగానే పన్నులు చెల్లించేవారిపై అదనపు భారం మోపడమే అన్నారు.

ప్రైగా ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ సభ్యుల సంఖ్య తక్కువ కాదన్నారు.

కొత్త ఆర్థిక మంత్రిని నియమిస్తారా లేక ఉన్నవారితోనే కార్యక్రమాలను ఎంచుకొనే పద్ధతిని కొనసాగిస్తారా అన్న ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ కొంత కాలంవరకు యిప్పటి విధానమే కొనసాగగలదన్నారు.

ఆర్థిక సమస్యపై దుర్గాపూర్ కాంగ్రెస్ తీర్మానాన్ని అమలుజరపడాన్ని గురించి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో లఘు పరిశ్రమలను అభివృద్ధి పరచడా

వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టం

అమలుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్రమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 11—

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టాన్ని 1965 ఏప్రిల్ నుంచి అమలు జరిపే నిమిత్తం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించినప్పటికీ, దాన్ని పెద్దరాష్ట్రాలలో అమలుజరపడం లేదని శ్రీ గురుమూర్తి అన్నారు. వ్యవసాయ కార్మికులకు తగిన ప్రోత్సాహం లేనందువల్లనే వ్యవసాయోత్పత్తి ప్రశంసనీయంగా పెరగలేదని తాను భావిస్తున్నట్టు మంత్రి చెప్పారు. జనాభాలో నూటికి అయిదువంతులు మాత్రమేగల పారిశ్రామిక కార్మికులకు అన్ని రకాల హక్కులు వుండగా గ్రామీణ ప్రజానీకంలో 25 వంతుల మేరకు వున్న వ్యవసాయ కార్మికులకు అట్టి సౌకర్యాలు లేవని శ్రీ గురుమూర్తి అన్నారు.

ప్రస్తుత ఆహార కొరత సమయంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు జరిపిన పక్షంలో దానివల్ల సత్ఫలితాలు చేకూరగలవని మంత్రి చెప్పారు.

దానివల్ల వ్యవసాయ కార్మికులు కష్టించి పనిచేసిన దేశంలో ఆహార కొరతను నివారించగలరని ఆయన అన్నారు.

ఈ చట్టం అమలుకు ప్రతి జిల్లాలో ఒక ఇన్‌స్పెక్టరును, పీటన్నింటి పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ కేంద్రంగా ఒక ఉద్యోగిని నియమించగలమని శ్రీగురుమూర్తి వివరించారు.

గీత కార్మికులకు కనీస వేతనాలు

కనీస వేతన చట్టం నిబంధనలను, కార్మికుల వస్త్రపరిహారం చట్టం నిబంధనలను గీతకార్మికులకు, గీత పరిశ్రమలో వుండే మిగిలిన కార్మికులను విస్తరింప జేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ధయించినట్టు కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి నేడు ప్రకటించారు.

ఈ చట్టం వల్ల ఆ పరిశ్రమలో పని చేస్తున్న మూడు లక్షలమంది గీత కార్మికులకు ప్రయోజనం చేకూడుతుంది.

కనీస వేతనాల చట్టాన్ని గీత కార్మికులకు ఇతరులకు వర్తింపజేస్తూ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ విషయమై ప్రభుత్వం అత్యంతరాలు వుంటే తెలుపవలసిందిగా కోరింది.

కార్మికుల నష్టపరిహారం చట్టం ప్రకారం పనిలో వున్నప్పుడు ప్రమాదవశాత్తూ గాయపడినా, లేదా ప్రాణాలు కోల్పోయినవారికి యజమానులు నష్టపరిహారం చెల్లించ వలసి వుంటుంది.

రాష్ట్రంనుంచి ఆహార ధాన్యాల అక్రమ రవాణా

అరికట్టడానికి గట్టి చర్యలు తీసికొనాలని నిర్ణయం

హైదరాబాద్, జనవరి 11— బియ్యం, జొన్నలు మొదలయిన ఆహార పదార్థాలు రాష్ట్రం వెలుపలకు అక్రమంగా రవాణా కాకుండా నిరోధించడానికి సరిహద్దులలో తనిఖీ కేంద్రాల వద్ద మరింత గట్టి చర్యలు తీసికొనాలని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉన్నత స్థాయిలో నిర్ణయించింది.

ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణాను అరికట్ట గలిగిన పక్షంలో రాష్ట్రంలో బియ్యం కొరత వుండబోదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

ఈ ఏర్పాట్లవిషయమై నేడు జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి ఆహారమంత్రి శ్రీ బలరామరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎన్. అనంతరామన్, సివిల్ సప్లయి కమిషనర్ శ్రీ జె. పి. ఎన్. గ్విన్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. అబ్బాస్, వ్యవసాయ శాఖ ఉపకార్యదర్శి శ్రీ అన్వార్ ప్రభృతులు హాజరైనారు.

ధాన్యం కొనుగోలు నిమిత్తం కేటాయించిన రెండుకోట్ల రూపాయలకు ఎట్టి నష్టం లేకుండా సహకార సంస్థలకు మంజూరు చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ధయించారు.

17 వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైనప్పుడు నియ్యం సరఫరా పరిస్థితి, గోధుమలు, కాయధాన్యాల పరిస్థితిని గురించి చర్చించగలరు.

మద్రాసు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు త్వరితగతిని ఎరువులు, గోధుమలు రవాణా జరిగే బట్టి చూసే నిమిత్తం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యదర్శి శ్రీ అశ్వత్థనారాయణను మద్రాసు నగరంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారిగా నియమించినట్టు తెలియచ్చింది.

అవసరాల కొత్త పంట మార్కెట్‌లోకి రావడం ప్రారంభమైనదని, ఇక రాష్ట్రంలో అవసరాల పరిస్థితి మెరుగు కాగలదని అనుకొంటున్నారు.

ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపుదల

ప్రభుత్వంచే ప్రత్యేక సంస్థ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 11— రాష్ట్రంలో ప్రాథమిక విద్యాప్రమాణాల పెంపునకు విద్యాసంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టనే దిక్కడ అధికారయత్నంగా ప్రకటించబడింది.

విద్యావిషయక పరిశోధనలు నిర్వహించడం ఈ సంస్థ ప్రధాన కార్యక్రమాలలో ఒకటి

రాష్ట్రంలో విద్యా పరిశోధనలను ప్రోత్సహించడానికై ఈ సంస్థ రాష్ట్రంలోని విద్యా పరిశోధక సంస్థలకు, ప్రాథమికోపాధ్యాయుల శిక్షణ సంస్థలకు, ఉపాధ్యాయ సంస్థలకు, విద్యా పరిశోధనలు సాగించే వ్యక్తులకు ఆర్థిక సహాయం అందజేస్తుంది.

ఈ పథకం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీచే ఆమోదించబడిన ఏరిపెర్చి పథకానికయినా రెండువేల రూపాయలకు మించకుండా గ్రాంటు మంజూరుచేస్తారు.

నెలకు చేసికొన్న పరిశోధనా పథకాలు ప్రాథమిక విద్య, ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించినవై వుండాలి.

గ్రాంటులకోసం ఈ సంస్థ నుంచి పొందే నిర్ణీత ఫారములో దరఖాస్తులు ఫిబ్రవరి 15 వ తేదీలోగా రాష్ట్ర విద్య సంస్థ డైరక్టర్, బైరతాబాద్, హైదరాబాద్-4 చిరునామాకు చేరునటుల పంపాలి.

జాన్ ఫ్రీమన్

మార్చిలో బ్రిటిష్ హైకమిషనర్ పదవిని స్వీకరించ గలరట

న్యూఢిల్లీ, జనవరి 11— ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్‌గా జాన్ ఫ్రీమన్ నియామకానికి ఇండియా అంగీకరించినదని, ఆయన ఈ పదవిలో మార్చిలో చేరగలరని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశం

ప్రతిపక్షాల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11— సాంఘిక వంశీయ సహాయ సంస్థ సభ్యుల నామినేషన్‌కు ఎన్నికలు జరుగుతుండగా మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రతిపక్షాలవారు వాకౌట్ చేశారు.

సమావేశానికి డిప్యూటి మేయర్ శ్రీ బి. వెంకయ్య అధ్యక్షత వహించారు.

ఈ బ్యూరోకు మున్సిపల్ కౌన్సిలర్స్ నుంచి నల్గురు సభ్యులను ఎన్నుకోవలసి వుంది. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎమ్. ఎ. సహముద్‌తాలీ నల్గురు కాంగ్రెస్‌వారి పేర్లు సూచించారు. ఈ కమిటీలో ప్రతిపక్షాల పేర్లు లేకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రతిపక్షాలవారు నిరసన తెలియజేశారు. ఆతర్వాత వారు మూడు పేర్లు సూచించారు.

కాంగ్రెస్ సభ్యుని సూచనకు నిరసనగా ప్రతిపక్షసభ్యులుగా శ్రీ సలాబుద్దీన్ ఒవైసీ, శ్రీ పద్మనాభన్, శ్రీ లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

ఆ కమిటీ ప్రతి పక్షాలకు స్థానమివ్వడానికి కాంగ్రెస్ సభ్యులు అంగీకరించక పోవడంతో కమ్యూనిస్టులు తప్ప మిగిలిన ప్రతిపక్షాలవారు సమావేశంనుంచి వాకౌటు చేశారు.

ఈ ఎన్నికలు ముగిసిన తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం జనవరి 15 వ తేదీనాటికి వాయిదా పడింది.

సాంఘిక సంక్షేమ సహాయసంస్థ సాంఘిక సంక్షేమానికి తీసికొనవలసిన చర్యలలో కార్పొరేషన్‌కు తోడ్పడుకుంది. ఎన్నికైన నల్గురు సభ్యులతోపాటు ఈ సంస్థలో కమిషనర్, కార్యదర్శి వుంటారు.

"కవిత్వం వెన్నెల వంటిది"

విజయవాడ సన్మాన సభలో శ్రీ విశ్వనాథ నిర్వచనం

విజయవాడ, జనవరి 11—కవిత్వం వెన్నెల వంటిదని, వెన్నెలవలెనే కనిపించి కనుపించక, అవగాహనం అయి, అవ్వనట్టు వుండాలని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ విన్న ఇక్కడ జరిగిన తమ సన్మాన సభలో అభిభాషించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు "కళాప్రపూర్ణ" బిరుదు విచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ విశ్వనాథ సత్యనారాయణను సన్మానించడానికి విజయవాడ పౌరుల తరఫున స్థానిక ఆంధ్రరత్న భవనంలో జరిపిన ఈ సభను "దర్శనాచార్య" శ్రీ జన్నులమడక మాధవరామశర్మ ప్రారంభిస్తూ శ్రీ విశ్వనాథలో, ఆయన కవితలో అర్థ ప్రతిక ప్రతిఫలిస్తుందని, మహాభారతం ఎవరికి వీధంగా ధ్వనిస్తుందో ఈయన రచనలూ అలాగే అందరికీ స్ఫురించగలవని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప వ్యక్తిత్వంగల తపస్వియని ప్రస్తుతించారు.

"కవిసమ్రాట్" శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి ప్రసంగిస్తూ, శ్రీ సత్యనారాయణగారి కవితామార్గం ధన్యమయినదని, విశిష్టమైనఆయన కవితవాగ్దేవి మూర్తిమంతమని ఉద్గరించారు. ఆకాశవాణి, విజయవాడ కేంద్రం ప్రయోక్త శ్రీ కందుకూరి రామభద్రరావు ఉపన్యసిస్తూ, ఆత్మవిశ్వాసంతో శ్రీ విశ్వనాథ వ్రాస్తారని, కవితా శిల్పం ప్రత్యక్షరంలోను ద్యోతకమవుతుందని ఉద్ఘాటించారు "పేరడీకవి" శ్రీ జలసూత్రం దక్షిణామూర్తిశాస్త్రి మాట్లాడుతూ, శ్రీ విశ్వనాథకు "కళాప్రపూర్ణ" బిరుదంలో ఆంధ్ర యూనివర్శిటీ జాస్యంచేసినదని, అఖిలాంధ్ర ప్రజల సాంస్కృతికంగా ఏకం చేసిన మహాకవి శ్రీ విశ్వనాథ అని అభిభాషించారు.

శ్రీ కొల్లూరి సత్యనారాయణ శ్రీ విశ్వనాథ సత్యనారాయణను గురించి పద్యాలు పఠించారు. తొలుత ఆహ్వాన సంఘం తరఫున అధ్యక్షులు శ్రీ జి. ఎన్. రాజు శ్రీ విశ్వనాథకు సన్మాన పత్రం సమర్పించి, నూతన వస్త్రాలతో సత్కరించి, "పర్స్" బహూకరించారు. ఆహ్వాన సంఘం సభ్యులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి అభినందనలతో సభ ముగిసింది.

మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ జనవరి తొమ్మిదవ తేదీన మాట్లాడుతూ దేశమంతట మెడికల్ ప్రాక్టీషనర్లకు సాంఘిక బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని సూచించినట్టు బొంబాయి వార్త



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ దంపతులు ఈ నెల 7 వ తేదీన శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్నటి దృశ్యం

ట్రేడ్ యూనియన్, సహకార ఉద్యమాలమధ్య సమన్వయం

సాంఘిక, ఆర్థికాభివృద్ధికి అవసరమని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ రావు సూచన

న్యూఢిల్లీ, జనవరి 11—

సత్వరంగా సాంఘిక, ఆర్థికాభివృద్ధి సాధనకు ట్రేడ్ యూనియన్, సహకారోద్యమాల మధ్య సమన్వయం అవసరమని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు పేర్కొన్నారు.

సహకారం, ట్రేడ్‌యూనియన్లపై అగ్నీయాసియా ప్రాంతం నిపుణుల ఎనిమిదిరోజుల మహాసభకు డాక్టర్ రావు, ప్రారంభోత్సవం చేస్తూ, ఈ విషయంలో ట్రేడ్‌యూనియన్లు పారిశ్రామిక కార్మికులు ముందంజ వేయాలని కోరారు.

ఎనిమిది దేశాలలో ట్రేడ్‌యూనియన్లు, సహకార సంస్థలకు ప్రాతినిధ్యం వహించే 21 మంది ప్రతినిధులు, 11 మంది పరిశీలకులు ఈ సభలో పాల్గొంటున్నారు.

డాక్టర్ రావు ఈ సభలో ప్రసంగిస్తూ, దేశ రాజకీయాలపై పటిష్టమైన పారిశ్రామిక కార్మిక సంస్థ ప్రభావం హెచ్చుగావుండగలదన్నారు

పటిష్టమైన కార్మికసంస్థవల్ల భారతదేశంలో ప్రజాస్వామ్య పోషణం సాధనకు తోడ్పడగలదని ఆయన చెప్పారు.

బ్రిటన్‌లోవలె భారతదేశంలో ఒకే ట్రేడ్ యూనియన్ సంస్థను ఏర్పాటుచేయడం సాధ్యమేమో పరిశీలించవలసిందిగా ఆయన విషయజ్ఞులను కోరారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమం కార్మికుల వేతనాలు, స్థితిగతుల పరిశీలనకే తన కార్యకలాపాలను పరిమితం చేయరాదని, కార్మికులకు సంబంధించిన ఇతర రంగాలకు కూడా విస్తరించాలని ఆయన చెప్పారు.

ట్రేడ్ యూనియన్లు, సహకార సంస్థల మధ్య సమన్వయంద్వారా ఇది సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

పారిశ్రామిక కార్మికులకు గృహనిర్మాణం, సహకార బ్యాంకులు, వినియోగ దారుల సహకార సంఘాలు, ఇన్యూరెన్సు మున్నగు రంగాలలో సహకారం, సమన్వయం సాధ్యమని ఆయన చెప్పారు.

మూడవ ప్రణాళికలో పారిశ్రామిక కార్మికులకు గృహాల నిర్మాణాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, గత సెప్టెంబర్ నరకు పారిశ్రామిక కార్మికులకు నిర్మించిన 1,70 000 గృహాలలో కార్మిక సహకార సంఘాలు 6,350 గృహాలు మాత్రమే నిర్మించినవని, మిగిలినవాటి నిర్మాణం ప్రభుత్వానికి, యజమానులకు వదలివేయబడిందని తెలిపారు.

ఆర్థికాంశాల దృష్ట్యా పారిశ్రామిక కార్మికుల గృహాల నిర్మాణానికి 46 7 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టగా, దీనిలో కార్మికుల సహకార సంఘాలు చెల్లించినది 22 లక్షల రూపాయలు మాత్రమేనని, ప్రభుత్వం 43,49 కోట్ల రూపాయల మేరకు ఖర్చు పెట్టినదని ఆయన తెలిపారు.

బ్రిటిష్ మాజీ మంత్రి అలెగ్జాండర్ మృతి

లండన్, జనవరి 11— లోగడ బ్రిటిష్ లేబర్ మంత్రిగా పనిచేసిన లార్డ్ అలెగ్జాండర్ నే దిక్కడ మరణించారు.

బ్రిటిష్ రక్షణశాఖలో మంత్రి శ్రీ ముల్లే జెసల్టన్ రాక

జెసల్టన్ (సాబా) జనవరి 11 — బ్రిటిష్ రక్షణ రంగాలలో సైనిక విభాగం మంత్రి శ్రీ ఫెడ్ ముల్లే మలేసియా బోర్నియోలో మూడున్నర రోజులు పర్యటించే నిమిత్తం సింగపూర్ నుంచి నేడిక్కడకు వచ్చారు.

ఇండోనీసియా సరిహద్దు ప్రాంతంలో పరిస్థితిని గురించి బ్రిటిష్, మలేసియా అధికారుల విచేదికలను ఆయన పరిశీలిస్తారు.

ఆయన నేటిరాత్రి బ్రూనైలోనికి వెడతారు. అక్కడనుంచి ఆయన ఇండోనీసియా గెరిల్లాలకు వ్యతిరేకంగా జరుగుతున్న రక్షణ ఏర్పాట్లను పరిశీలించడానికి అగ్రశ్రేణి ప్రాంతాలకు వెళతారు.

ప్రెసిడెంట్ కెక్కోనెన్ ఇండియా పర్యటన

ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు

హెల్సింకి, జనవరి 11— ఫిన్లాండు ప్రెసిడెంట్, కెక్కోనెన్ ఇండియాలో ఫిబ్రవరి 12 నుంచి 21 వ తేదీ వరకు పర్యటిస్తారు. ఆయన ఫిబ్రవరి 10 వ తేదీన ఇక్కడనుంచి జయజేరిగా బెహరాన్ మీదుగా ఇండియా వస్తారు.

ప్రెసిడెంట్ కెక్కోనెన్ రాజధానిని సందర్శిస్తారు.

ఆయన స్వదేశం తిరిగి వచ్చేటప్పుడు మాస్కో మీదుగా వస్తారు. ప్రెసిడెంట్ కెక్కోనెన్‌తోపాటు విదేశాంగ మంత్రి శ్రీ అహిటికర్జావాలెన్ ఆయన సతీమణి కూడా ఈ పర్యటనలో పాల్గొంటారు.

శ్రీమతి లలితా రాజగోపాలన్ రాజ్య సభకు ఎన్నిక

మద్రాసు, జనవరి 11 —

మద్రాసు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి రాజ్య సభకు శ్రీమతి లలితా రాజగోపాలన్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు నేడు ప్రకటించారు. ఈ ఉపఎన్నిక శ్రీ జి. రాజగోపాలన్ మృతి వల్ల జరిగింది.

నామినేషన్ దాఖలు చేసిన మరొక అభ్యర్థి శ్రీ ఎన్ ఇ. రఘునాథన్ గత శుక్రవారం నాడు తన నామినేషన్ ఉప సంహరించు కున్నారు.

భూటాన్ రాజుతో ప్రధాని శాస్త్రి చర్చలు

సుహృద్భావ వాతావరణంలో జరిగినట్టు అధికార ప్రతినిధి ప్రకటన

కలకత్తా, జనవరి 11— ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, భూటాన్‌రాజు జిగ్మీదోర్జి వాంగ్‌చుక్ నేడిక్కడ పరస్పరం అవగాహనపైన అంశాలను గురించి 90 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

ఈ సంభాషణలు తిరిగి రేపు కొనసాగుతాయి.

శ్రీ శాస్త్రి ప్రధాని అయిన తర్వాత భూటాన్ రాజును కలుసుకొని చర్చలు జరపడం ఇదే ప్రథమం.

ఈ సంభాషణలలో ప్రధానంగా ఆర్థిక విషయాలనుగురించి చర్చించారని అధికార ప్రతినిధి ఒకరు పత్రికల వారితో చెప్పారు.

1961 లో ప్రారంభించిన భూటాన్ పంచవర్ష ప్రణాళిక పురోభివృద్ధిని గురించి ఈనాయకులు ఇరువురూ చర్చించారు. భూటాన్‌లో రోడ్ల నిర్మాణం, వ్యవసాయం, విద్య, వైద్య పథకాలకు ఇండియా సహాయం చేస్తున్నది.

ఈ సంభాషణలలో పాల్గొన్న మూడవ వ్యక్తి ఇండియా విదేశాంగశాఖ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ గుణదేవియా పత్రికల వారితో మాట్లాడుతూ ఈ సంభాషణలు మైత్రీపూర్వక వాతావరణంలో జరిగినవని, దానివల్ల ప్రధాని శాస్త్రి భూటాన్ రాజుల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొన్నవని అన్నారు.

అటుపై ఈ సంభాషణలు గోపాలపూర్‌లో జరగవలసి వున్నది కాని రాజు అస్వస్థత కారణంగా వీటిని కలకత్తాకు మార్చారు.

ఇండియా, భూటాన్‌ల మధ్య ఎట్టి సమస్యలు లేవని, రెండు దేశాల మధ్య కొన్ని దశాబ్దాలుగా స్నేహసంబంధాలు కొనసాగుతున్నవని అధికార ప్రతినిధి అన్నారు ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇవి మరింత పటిష్టమైనవనికూడా ఆ ప్రతినిధి తెలియజేశారు.

ప్రధాని శ్రీ శాస్త్రి కలకత్తా ఆగమనం

కలకత్తా, జనవరి 11— ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేటి సాయంత్రం ప్రత్యేక విమానంలో భువనేశ్వర్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆయనతోపాటు శ్రీ కామరాజ్ కూడా వున్నారు.

ఆయనకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజా నాయుడు, భూటాన్ ప్రభుత్వ కలకత్తాదూతుడు శ్రీ ఎస్. కె. దున్దుంజీ, ఇండియా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ వై. పి. గుణదేవియా, కలకత్తా మేయర్ శ్రీ సి. చటర్జీ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

శ్రీ శాస్త్రి విమానాశ్రయంనుంచి నరాపరి కాదులో రాజభవన్‌కు వెళ్ళారు. ఆయన అక్కడ భూటాన్ రాజును కలుసుకుంటారు.

శ్రీ కామరాజ్ మద్రాసు పయనం

కలకత్తా, జనవరి 11— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటిరాత్రి ఇక్కడనుంచి విమానంలో మద్రాసు వెళ్ళారు.

ప్రధాని శాస్త్రి వెంట ఆయన భువనేశ్వర్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

ఉత్తమ చలన చిత్రాలకు రాష్ట్రప్రభుత్వం అవార్డులు

సమాచార మంత్రి శ్రీ గురుమూర్తి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 11—

చలనచిత్ర పరిశ్రమకు సబ్సిడీ మంజూరు విధానాన్ని గురించి, దేశంలోని ఏప్రాంతాలలోనయినా నిర్మించబడే తెలుగుచిత్రాలకు ప్రభుత్వం అవార్డులు ఇచ్చే విధానాన్ని గురించి రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేటి సాయంకాలం ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న గత ఏడాది జనవరి 2 వ తేదీ నుంచి 1966 మార్చి నెలాఖరు వరకు చలనచిత్రాలకు సబ్సిడీ ఇస్తారు.

ఏ భాషలలో నయినా హైదరాబాద్‌లో తీసే 35 ఎం. ఎం. తో 12,000 అడుగులకు తక్కువగాని చలన చిత్రానికి 50 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తారు.

కాలక్షేప చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలు, విద్యా విషయిక చిత్రాలకు మాత్రం సబ్సిడీ ఇవ్వరు.

సబ్సిడీ ఇచ్చే చలనచిత్రం షూటింగ్ నూటికి 75 వంతులు రాష్ట్రంలోపల జరగాలి. నూటికి 25 వంతులు రాష్ట్రం వెలుపల జరగవచ్చు.

సబ్సిడీ కోరే నిర్మాతలు చలనచిత్రం ఏ స్టూడియోలో నిర్మించబడినది తెలుపుతూ స్టూడియో నుంచి సర్టిఫికెట్ పొందాలి.

రాష్ట్రంలో తయారైన వర్ణ చిత్రాలకు కూడా సబ్సిడీ ఇస్తారు. మిగిలిన చిత్రాలకు యిచ్చినట్టే వర్ణచిత్రాలకు కూడా చిత్రానికి ఒక్కొంటికి యాభై వేల రూపాయల చొప్పున సబ్సిడీ ప్రభుత్వం యిస్తుంది. వర్ణ చిత్రాల ప్రొసెసింగ్, ప్రింటింగ్ రాష్ట్రేతర ప్రాంతాలలో జరిగినా ప్రభుత్వ మిచ్చే సబ్సిడీ వర్తిస్తుంది.

ఒక నిర్మాత ఒకే చిత్రాన్ని ఒకటి కంటె ఎక్కువ భాషలలో నిర్మించినట్లయితే మొదటి చిత్రానికి 50 వేల రూపాయలు, తరువాత చిత్రాలకు ఒక్కొక్క దానికి 25 వేల రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తారు.

ప్రభుత్వం అవార్డులు

ఇండియాలో ఏ ప్రాంతంలో నయినా నిర్మించబడే మూడు ఉత్తమ తెలుగు చిత్రాలకు ప్రభుత్వం అవార్డులు ఇస్తుంది.

డాక్యుమెంటరీలు, విద్యా విషయక చిత్రాలు, బాలల చిత్రాలు మాత్రం రాష్ట్రంలో నిర్మించబడిన వారికే అవార్డులు లభిస్తాయి.

మొదటి ఉత్తమ తెలుగు చిత్రానికి గవర్నర్ బహుమానంస్వర్ణ నంది విగ్రహం(వరంగల్‌లోని వెయ్యిస్తంభాల గుడిలోవున్న నంది విగ్రహం నమూనా), పదివేల రూపాయల నగదు బహుమతి నిర్మాతకు ఇస్తారు. దర్శకునికి నాలుగువేల రూపాయల నగదు బహుమతి ఇస్తారు.

ద్వితీయ ఉత్తమ చిత్రానికి ముఖ్యమంత్రి బహుమతిరజతనందివిగ్రహంమూడు వేలరూపాయల నగదు బహుమతి నిర్మాతకు ఇస్తారు. దర్శకునికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి ఇస్తారు.

తృతీయ ఉత్తమ చిత్రానికి ముఖ్యమంత్రి బహుమతిరజతనందివిగ్రహంమూడు వేలరూపాయల నగదు బహుమతి నిర్మాతకు ఇస్తారు. దర్శకునికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి ఇస్తారు.

మూడవ బహుమతిగా కాంస్య నంది విగ్రహం బహుకరించబడుతుంది.

ఉత్తమ కళాదర్శకునికి వెయ్యి రూపాయలు ప్రథమ బహుమతి, రెండవ బహుమతికి 500 రూపాయలు ఇస్తారు.

డాక్యుమెంటరీ చిత్రాలకు మొదటి బహుమతి గవర్నర్ స్వర్ణనంది విగ్రహం, రెండు వేల రూపాయలు నగదు బహుమతి చిత్రనిర్మాతలకు, వెయ్యి రూపాయలు నగదు బహుమతిని దర్శకునికి ఇస్తారు.

రెండవ బహుమతి ముఖ్యమంత్రి రజత నంది విగ్రహం మరియు రెండు వేల రూపాయలు నగదు బహుమతి, దర్శకునికి రెండు వేల రూపాయలు ఇస్తారు.

రెండవ బహుమతిగా నిర్మాతకు ముఖ్యమంత్రి రజత నంది విగ్రహం, మూడు వేల నగదు బహుమతి, దర్శకునికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి లభిస్తుంది.

మూడవ బహుమతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవార్డు కాంస్యనంది విగ్రహం.

విద్యా విషయిక చిత్రాలు: మొదటి బహుమతి నిర్మాతకు గవర్నర్ స్వర్ణనంది విగ్రహం, రెండువేల రూపాయల నగదు బహుమతి, దర్శకునికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి.

రెండవ బహుమతి ముఖ్యమంత్రి రజత నంది విగ్రహం మాత్రమే.

మూడవ బహుమతి కాంస్య నంది విగ్రహం మాత్రమే.

విద్యా విషయిక చిత్రాలు మాత్రం 16 ఎం. ఎం. లో నిర్మించడానికి అనుమతిస్తారు.

నగదు బహుమతులు ధనం రూపంలో కాని, జాతీయ రక్షణ బాండ్ల రూపంలో కాని, పొదుపు సర్టిఫికెట్ల రూపంలో కాని చెల్లించ బడతాయని మంత్రి తెలియజేశారు.

దరఖాస్తుదారులు పందరూపాయలు ప్రవేశ రుసుముతో తమ దరఖాస్తులు పంపాలని ఆయన అన్నారు. ప్రవేశ రుసుం వారసు చెల్లించ బడదు.

బాలల చిత్రాలు:

మొదటి బహుమతిగా చిత్ర నిర్మాతకు గవర్నర్ వెర స్వర్ణ నందివిగ్రహం, నవవేల రూపాయలు నగదు బహుమతి, దర్శకునికి రెండు వేల రూపాయలు ఇస్తారు.

రెండవ బహుమతి నిర్మాతకు ముఖ్యమంత్రి వెర రజత నంది విగ్రహం, మూడు వేల నగదు బహుమతి, దర్శకునికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి లభిస్తుంది,

మూడవ బహుమతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవార్డు కాంస్యనంది విగ్రహం.

విద్యా విషయిక చిత్రాలు: మొదటి బహుమతి నిర్మాతకు గవర్నర్ స్వర్ణనంది విగ్రహం, రెండువేల రూపాయల నగదు బహుమతి, దర్శకునికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి.

రెండవ బహుమతి ముఖ్యమంత్రి రజత నంది విగ్రహం మాత్రమే.

మూడవ బహుమతి కాంస్య నంది విగ్రహం మాత్రమే.

విద్యా విషయిక చిత్రాలు మాత్రం 16 ఎం. ఎం. లో నిర్మించడానికి అనుమతిస్తారు.

నగదు బహుమతులు ధనం రూపంలో కాని, జాతీయ రక్షణ బాండ్ల రూపంలో కాని, పొదుపు సర్టిఫికెట్ల రూపంలో కాని చెల్లించ బడతాయని మంత్రి తెలియజేశారు.

దరఖాస్తుదారులు పందరూపాయలు ప్రవేశ రుసుముతో తమ దరఖాస్తులు పంపాలని ఆయన అన్నారు. ప్రవేశ రుసుం వారసు చెల్లించ బడదు.

విదేశాలలో ప్రదర్శించే భారతీయ చలన చిత్రాలు

న్యూఢిల్లీ గోష్ఠిలో సూచన

న్యూఢిల్లీ, జనవరి 11— ఉత్తమమైన భారతీయ చలన చిత్రాలను మాత్రమే విదేశాలలో ప్రదర్శించాలని చలనచిత్ర విమర్శకులు, రచయితలు నేడు తమ అభిప్రాయం వ్యక్తపరచారు.

మూడవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవ సందర్భంగా "దేశాలలో భారతీయ చిత్రాలు, ఇండియాలో విదేశీ చిత్రాలు" అన్న అంశంపై ఏర్పాటైన గోష్ఠిలో పాల్గొన్న రచయితలు, విమర్శకులు పై అభిప్రాయం వ్యక్తపరచారు.

రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీ జె. సి. షేన్ ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

ఈ గోష్ఠిలో పాల్గొన్న వారిలో ప్రేయసులు వి. పి. నేగి, ఇఆరబీర్, రిఛర్డ్‌దాసుడైన్, జగన్ నారాయణ, శ్రీమతి అమితామావిక్ (భారతీయులు) రోగర్‌మాన్‌లెస్, మిస్ మేరీ సెటన్ (బ్రిటన్) ఆర్థర్‌నైట్ (అమెరికా) ప్రభృతులు కలరు.

శ్రీ బి. వి. చాలిహా ఆరోగ్య పరిస్థితి

మెరుగు పడినట్టు వైద్యుల ప్రకటన

కలకత్తా, జనవరి 11— అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. వి. చాలిహాఆరోగ్యపరిస్థితి నేడు కొద్దిగా మెరుగైనట్టు ఆస్పత్రి అధికారులు నేడు తెలియజేశారు. ఆయనను నిన్నటిరాత్రి ఆస్పత్రిలో చేర్చారు.

ఇవాళ ఉదయం డాక్టర్లు ఆయనను పరీక్షించి గుండె బలంలేదనైన ఆశ

మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తించే రెవిన్యూ శాసనం

త్వరలో ప్రతిపాదించగలమని గూడూరు సభలో రెవిన్యూమంత్రి వివరణ

పంబలేరు ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీ రామచంద్రారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, జనవరి 12—

వివిధ రూపాలతోవున్న రెవిన్యూ చట్టాలన్నీ క్రోడీకరించి ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తించే "రెవిన్యూ శాసనం" త్వరలో రూపొందించి, రైతు సమస్యలను వెంటనే పరిష్కరించగలమని గూడూరు డివిజన్ పంచాయతీ అధ్యక్షుల, కాంగ్రెస్ కార్యకర్తల మహాసభలో మొన్న రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి వివరించారు.

జిల్లా కాంగ్రెసు ప్రముఖులు, శాసన సభ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి స్వాగతాభినందన పత్రం చదివి సమర్పించారు.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రసంగంలో మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాకు అతిప్రధానమైన "సోమశిల ప్రాజెక్టును నాల్గవ ప్రణాళికలో చేర్పించేందుకు కృషి చేయాలని, బినామీ పట్టాలు తొలగించి పేదహరిజనులకు, ఏనాదులకు పట్టా లిప్పించమని వివరించారు.

వెంకటగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వెలుగోటి గోపాలకృష్ణ యాచేంద్రుడు ప్రసంగిస్తూ, వెంకటగిరి తాలూకాలో గత రెండు సంవత్సరాలుగా వర్షాలు సరిగా కురియలేదని. చాలా వెనుకబడిన ప్రాంతమని, చెరువుల మరమ్మత్తు పనులు వెంటనే చేయించవలెనని, రైతులకు సరిగా ఋణాలు మంజూరు చేయవలెనని అభ్యర్థించారు.

శాసన మండలి సభ్యులు శ్రీ పాదులేటి వెంకటస్వామిరెడ్డి ఉపన్యసిస్తూ పూర్వపు చెక్కవు అయికట్లకంటె ప్రస్తుతం సాగు రెండింతలుగా వున్నదని, ఎక్కువభాగంవున్న మైనర్ ఇరిగేషన్ చెరువులకు గ్రాంట్లు కావాలని, ఎస్టేట్ అదవులలో పారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసరును నియమించి, రైతుల ఆచార, అనుభవ హక్కులకు అవరోధం లేకుండా తోడ్పడుమని కోరారు.

సూళ్ళూరుపేట పంచాయతీ సమితి అధ్యక్షులు 11,000 జనాభా కలిగిన శ్రీహరికోట దీవులలో ఏనాదులు, పట్టపు వాళ్ళు సగం మందికిపైగా వున్నారని. వారి అభివృద్ధికి ఆ ప్రాంతాన్ని ప్రత్యేకించి హెచ్చుగా గ్రామాలలో సౌకర్యాలు కల్పించమన్నారు. సూళ్ళూరుపేటనుంచి శ్రీహరికోటకు వేసేరోడ్డు త్వరితంగా పూర్తిఅయేటట్లు చేయమని తెలిపారు.

శాసన సభ్యులు శ్రీ పి. సిద్దయ్యనాయుడు మాట్లాడుతూ ప్రత్యేకదృష్టితో ఈ తాలూకా అభివృద్ధికి పాటు పడవలసిందిగా కోరారు. గూడూరు పెద్దచెరువుకు అలరాయి కట్టడం అత్యవసరమని, మర్రిపల్లి మడుగుకు సంబంధించిన (సైఫన్) తూములు కట్టించాలని, క్రొత్తధాన్యం అమ్మకంలో రైతులు ఇబ్బందిపడకుండా ప్రభుత్వ ఏజెంట్లను నియమించవలెనని విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యుడు శ్రీ ఎం. మునుస్వామి అటవీ ప్రాంతంలో వుండే గ్రామ రైతుల ఇబ్బందులను తొలగించి, ప్రక్కనేవున్న అటవీ ప్రాంతాలను గ్రామ పోరంబోకు క్రింద మార్పించాలన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి "పంబలేరు ప్రాజెక్టు" నిర్మాణం విషయమై మంత్రి శ్రద్ధకీసికొని కృషి చేయాలని అర్థించారు. జిల్లాలో ప్రారంభింపనున్న నాలుగు కాలేజీల విషయం ప్రస్తావిస్తూ, గూడూరు కాలేజి ప్రారంభపు ఏర్పాట్లు త్వరితగతిని జరపడానికి వదాన్యుడు పట్టాదలతో కృషి చేయాలన్నారు.

మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి విజ్ఞప్తులకు సమాధానమిస్తూ, నెల్లూరు జిల్లా ప్రజల కోర్కె అయిన "సోమశిల ప్రాజెక్టు" నిర్మాణం విషయం గమనించామని, అది రాష్ట్రస్థాయిలో కాక, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరుగవలసినదని అని వివరించారు. పేదలకు బంజరు భూముల మంజూరు త్వరలో జరుగగలదన్నారు. పెన్షన్లకు సమస్య జాగ్రత్తగా చూడవలెనని అధికారులకు ఉత్తర్వులు ఇవ్వబడినవని తెలిపారు.

అడవుల విషయం క్లిష్ట సమస్య అని. అటవీ శాఖ నిపుణుల సలహా మేరకు మూడవ భాగం భూమి అడవులలో వుంటేనే వర్షాలు సమృద్ధిగా కురియగలవని, ఆంధ్రప్రదేశ్ అడవుల విస్తీర్ణం అంతా కలిపినా ఈనాడు 21% కంటే పెరగలేదని ఆక్రమణలు చేయకూడదని, ఈ విషయమై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నదని మంత్రి వివరించారు. ఈ జిల్లాలో రెండు తాలూకాలు తప్ప మిగిలిన ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని ప్రభుత్వం గుర్తించిన దన్నారు.

జిల్లాలో తమ నాలుగు రోజుల పర్యటన వల్ల సమస్యలన్నీ సమగ్రంగా రైతులు, పంచాయతీ అధ్యక్షులు చెప్పినారు గనుక వాటిని ఏ స్థాయిలో పరిష్కారం చేయవలెనో గుర్తించామని, తమకు ఇవ్వబడిన మెమొరాండాలన్నీ ఆ యా శాఖలకు పంపి పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. "పంబలేరు ప్రాజెక్టు" పత్వర నిర్మాణం విషయంలో కూడా తగు కృషి చేయగల నన్నారు.

గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నెల్లూరు నుంచి గూడూరు రహదారి బంగారు వర్షకు రాగానే శాసన సభ్యులు శ్రీ వసువులేటి సిద్దయ్య నాయుడు, గూడూరు సమితి అధ్యక్షులు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి, లేజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీయుతులు పాదులేటి వెంకటస్వామిరెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, పి.వి. రాఘవరెడ్డి వి. అంజనప్ప (ఎం. పి.), కోట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, వెంకటాచలం సమితి అధ్యక్షులు శ్రీయుతులు ఎన్. శ్రీనివాసులురెడ్డి, వై. రామకృష్ణారెడ్డి, వెలుగోటి గోపాలకృష్ణ యాచేంద్ర, రామిరెడ్డి దశరథరామిరెడ్డి, మద్రాసు మైకా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పొన్నలూరి కోటారెడ్డి, జాతీయ విద్యాకమిటీల సంచాలకులు శ్రీ గుడ్డేటి వీర సుబ్రహ్మణ్యం, శ్రీ మతి ఎస్. శారదాంబ, జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణ కుమార్, సబ్‌కలెక్టర్ శ్రీ ఎ. వల్లియప్పన్ తదితర అధికారు, అనధికార్లు స్వాగతం ఇచ్చారు.

గూడూరు గ్రామ సముదాయం భూముల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, గ్రామోద్యోగ సంఘాధ్యక్షులు శ్రీ సిద్దారెడ్డి వెంకటబాలకృష్ణారెడ్డి, నాయుడుపేట పంచాయతీ అధ్యక్షులు శ్రీ సి. శంకరయ్య, గూడూరు, కోట, వెంకటగిరి, సూళ్ళూరుపేట అధ్యక్షులు మంత్రి గారికి మెమొరాండాలు సమర్పించి, రైతుల ఇబ్బందులను వివరించారు.

శిస్తుల రెమిషన్, పెన్షర్ల మినహాయింపు పేదలకు లీజు భూములు, కాళంగినది నీటిని అనాదిగా అనుభవిస్తున్న రైతుల హక్కు విషయం మొదలైనవి మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సావధానంగా విని, అప్పటి కప్పుడే జిల్లా అధికార్లకు తగు సలహా లిచ్చారు.



హైదరాబాద్‌లో ఈనెల ఆరవ తేదీన వివిధ సాంస్కృతిక సంస్థలవారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరాజును రవీంద్ర భారతిలో సన్మానించినప్పటి చిత్రం

సైనిక పాటవం పెంపుదల

చురుకుగా కొనసాగడంలేదని ఆచార్య రంగా విమర్శ

పలమనేరు, జనవరి 12—"ప్రభుత్వం దేశాన్ని చైనా దాడినించి రక్షించడానికి తగిన ప్రయత్నాలు చేయడంలేదు. హిమవత్పర్వతాలలో పోరాడదగిన సైనిక దళాలను అరిటిని నిర్మిస్తామని పార్లమెంటులో అన్నారు. ఇప్పటికి ఒక్కటి మాత్రం నిర్మించగలిగిగాడు. ఇక రెండేళ్ళలో మరిరెండు నిర్మిస్తామంటున్నారు. అలాగే ఆయుధాలు తయారుచేసే కర్మాగారాలు కూడా ఇప్పటికి ఒక్కటి మాత్రమే నిర్మించగలిగారు. ఇది దేశానికి హానికరం" అంటూ ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగసభలో స్వతంత్రపార్టీ నాయకులు ఆచార్య రంగా తమ ఆందోళన వ్యక్తపరచారు. సభకు జిల్లా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ టి. సి. రాజన్ అధ్యక్షత వహించారు. శ్రీ వి. శ్రీనివాసులు నాయుడు, శాసన సభ్యులు శ్రీ సి. టి. నాయుడు, లెజిస్లేటర్ స్వతంత్రపార్టీ ఉపనాయకులు శ్రీ పి. రాజగోపాల్ నాయుడుకూడా సభలో ప్రసంగించారు.

ఆచార్య ఎన్. జి. రంగా తమ చిత్తూరు పర్యటన ముగించుకొని మొగిలిలో ఉపన్యసించి ఉదయం ఇక్కడికి వచ్చారు. తర్వాత వారు శ్రీ రాజగోపాల్‌నాయుడు, శ్రీ టి. సి. రాజన్, శ్రీ ఎస్. ఎం. రత్నంలతో వత్తికొండ, గంగ్రజాపల్లి, పనపకొత్తూరు, గుండుగల్లు, అప్పినపల్లి, పెద్ద వెలగటూరు, శంకర రాయల్‌పేట గ్రామాలలో సభలు జరిపి ఇక్కడకు వచ్చారు.

ఆచార్య రంగా కుప్పంలో శ్రీ బి. ఎన్. గోవిందస్వామి నాయుడు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకోసం ఉపన్యసించారు. ప్రారంభ లో శ్రీ శేషాద్రి, శ్రీ టి సి రాజన్ మాట్లాడారు. ఆచార్య రంగా శ్రీ టి సి. రాజన్, శ్రీ గోవిందస్వామి నాయుడు, శ్రీ శేషాద్రి అయ్యంగార్, శ్రీ బలవన్న కోటరామన్న, శ్రీ నాగభూషణం గార్లతో కలిసి వసతాడు, పడిమూరు, పైపాళ్ళం, రాళ్ళబూదుగూరు, విజలాపురం, వింకూటు, బైరెడ్డిపల్లి, పుంగనూరు గ్రామాలు వెళ్ళి సభలు జరిపారు.

భీమవరం: స్థానిక కస్తూరిబా బాల బాలికల పాఠశాలలో

శ్రీ ఇ. లక్ష్మీనాథరావు అధ్యక్షతన శ్రీ ఎం. ఎస్. శాస్త్రి గౌరవార్థం సభ జరిగింది. శ్రీ వి అప్పయ్య, శ్రీ కె. సత్యనారాయణ, కుమారి గుల్జాన్, శ్రీ జి రామచంద్రరాజు మాట్లాడారు. కార్యదర్శి శ్రీ వి. కృష్ణంరాజు అభివందనము తెలిపారు.

"యువకులు పరిపాలనా శక్తిని అలవరచుకోవాలి"

నాగాయలంకసభలో శ్రీసుబ్బారెడ్డి ఉద్బోధ

భారత్ సేవక్ సమాజ్ విద్యార్థి యువక శిక్షణ శిబిరానికి అవనిగడ్డలో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, జనవరి 12—

యువకులు విజ్ఞానాన్ని సముపార్జించుకుని, ఆత్మస్థయిర్యాన్ని సంతరించుకొని, పరిపాలనా పాటవాన్ని అలవరచుకొనాలని పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి మొన్న నాగాయలంక యువజన సభలో ఉద్ఘాటించారు.

దివి తాలూకా యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో కృష్ణాజిల్లా దివి తాలూకా నాగాయలంకలో ఏర్పాటుచేసిన బహిరంగసభకు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ, యువజనులు కుల, మత వర్గాలకు అతీతంగా వుంటూ ప్రభుత్వం అమలుజరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో ప్రచారం చేసి అమాయక ప్రజలను విజ్ఞులవంతులుగా చేయాలని కోరారు.

కృష్ణాజిల్లా కాంగ్రెస్‌సంఘం అధ్యక్షులు శ్రీ బండి తిరుపతయ్య ప్రసంగిస్తూ, ప్రతి పల్లెలు ప్రజలలో అవసరాలను ప్రచారం చేస్తున్నాయని, ప్రజలు కనీసావసరాలను అవగతం చేసుకొనాలని, సుస్థిరమైన పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెసు ప్రభుత్వాన్ని ప్రజలు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య శాఖామంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కేంద్రాలు నాలుగవ ప్రణాళికలో విరివిగా నెలకొల్పనున్నామని, వ్యక్తి ప్రయోజనాలకుకాక సమాజాభివృద్ధికి కాంగ్రెస్‌ను బలపరచవలసిందిగా ప్రజలను కోరారు.

రాష్ట్ర పిటిపాడుదల శాఖామంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఉపన్యసిస్తూ, దేశ క్షేమం రైతుల కృషి మీద ఆధారపడి వున్నదని, రైతులు ఇతోధికంగా కృషి సలిపి, ఆహార ధాన్యాలను విరివిగా ఉత్పత్తి చేయాలని, దానివలన విదేశాల నుంచి ధాన్యాల దిగుమతిని అరికట్టి విదేశ మారక ద్రవ్యాన్ని పదిలపరచుకోవాలని అన్నారు. ప్రభుత్వం 70 శాతం విద్యుచ్ఛక్తి రవాణా, నీటి పారుదల సౌకర్యాలకు అందిస్తున్నా రైతులు అవసరాలు తీరలేదని, నాలుగవ ప్రణాళిక కాలంలో మరింతగా అర్థచేసి మన అవసరాలను తీర్చుకోగలమన్నారు.

అంతకుముందు జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మండల రామారావు స్వాగతం చెప్పి మంత్రులకు, జిల్లా పరిషత్తు అధ్యక్షులకు స్వాగతపత్రాలు సమర్పించారు. నాగాయలంక పంచాయతీ తరపున శ్రీ తలపిన గోపీనాథబాబు, దిసీమ రైతు కాంగ్రెసు సంఘం తరపున శ్రీ కోట కేశవప్రసాదు, పౌరుల తరపున శ్రీ వేమూరి నారాయణమూర్తి దిసీమ అభివృద్ధికి అమలుపరచవలసిన అంశాలను పొందుపరచిన వినతి పత్రాలను మంత్రులకు సమర్పించారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంత్రులు తమ ప్రాంతాలపర్యటనకు వచ్చినప్పుడు వారికిబొగ్గుతూ సన్మాన, స్వాగతపత్రాలు సమర్పించే కంటె తమ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, అవినీతి పనులను మంత్రులకు వ్యక్తిగతంగా వచ్చి చెబితే వాటిని విచారించి, పరిష్కరించి ఇబ్బందులను తొలగించి ఇతోధిక సేవ చేయడానికి అవకాశం ఏర్పడుతుందని హెచ్చరించారు, అధికారం దుర్వినియోగం చేసే నాయకులను ఎన్ను కోవద్దని అయన సలహా ఇచ్చారు. వచ్చే సంవత్సరం జూన్ నెలనాటికి 20 కోట్ల ఖర్చుతో అయిదు లక్షల ఎకరాలకు నీటి సౌకర్యాలు అదనంగా లభించగలవని చెప్పారు.

శ్రీ సనకా రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులను రెండు మైళ్ళ పొడవున ఎడ్ల జతలతో ఊరేగించారు.

తలగడదీవి పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం

దివి తాలూకా తలగడదీవి పంచాయతీ భవనం రాష్ట్రీ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డే ప్రారంభోత్సవం గావించబడింది. సభకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు. శ్రీ వర్రె రత్నారావు మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించారు. శ్రీ మండల రామారావు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, దివిసీమలో రోడ్డు సౌకర్యాలు అభివృద్ధి చెందితే దివ్యసీమ కాగలదని గ్రామీణులు శ్రమదానంతో మట్టిరోడ్డు నిర్మించుకుంటే జిల్లాపరిషత్ హైవేస్ వారు కంకర రోడ్లు నిర్మిస్తారని విద్యుచ్ఛక్తి ప్రతిగ్రామానికి అవసరమేనని, అయితే దానిని విధిగా పరిశ్రమలకు ఉపయోగించుకోవాలన్నారు.

దివి సీమ గ్రామాల అభివృద్ధికి తాను తప్పక సహకరిస్తానని, అయితే పెద్దరోడ్ల పరిరక్షణను హైవేస్‌వారు చేపట్టాలని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందవలసిన అవశ్యకతను వివరిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీ బూరగడ్డ నిరంజనరావు ప్రసంగించారు.

బందరు పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామినాయుడు వందన సమర్పణ గావిస్తూ ఈ ప్రాంతంలో సరియైన రోడ్లు ప్రజలకు వైద్య సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

మంత్రుల గౌరవార్థం శ్రీ వెంకటస్వామి నాయుడు విందు ఏర్పాటుచేశారు.

పులిగడ్డలో కమ్యూనిటీ హాల్‌కు ప్రారంభోత్సవం

కృష్ణాజిల్లా దివి తాలూకా పులిగడ్డ పంచాయతీవారు నిర్మించిన కమ్యూనిటీహాల్‌కు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం గావించారు. సభకు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు, శ్రీ బూరగడ్డ నిరంజనరావు జాతీయ పతాకను ఆవిష్కరించారు. శ్రీ బొండాడ సుబ్బయ్య మంత్రులకు స్వాగత పత్రాలు సమర్పించారు. శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శ్రీ మండల వెంకటస్వామి నాయుడు ప్రసంగించారు.

అవనిగడ్డ పంచాయతీ కార్యాలయంలో శ్రీ గద్దె సత్యనారాయణ మంత్రుల గౌరవార్థం తేనీటిందు నిచ్చారు.

భారత సేవక్ సమాజ్ విద్యార్థి యువక శిక్షణా శిబిరం

జిల్లా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన అవనిగడ్డలో విద్యార్థి యువక శిక్షణ శిబిరం నిర్వహింపబడుతున్నది. ఈ శిబిరానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం గావించారు. ఉత్తమ ఆశయాలతో, స్వచ్ఛంద సేవతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న జిల్లా భారత్ సేవక్‌సమాజ్ చైర్మన్ శ్రీ భూమాటి బాలకోటేశ్వరరావును ఆయన అభినందించారు.

శ్రీ శివామప్రసాద్ భారత్ సేవక్ పతాకను ఆవిష్కరించారు. శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహిస్తూ కృష్ణాజిల్లాలో భారత్‌సేవక్ సమాజ్ సాధించిన ప్రగతిని వివరించారు.

భారత్‌సేవక్ సమాజ్ జిల్లా చైర్మన్ శ్రీ భూమాటి బాలకోటేశ్వరరావు మంత్రులకు స్వాగతం చెప్పారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ సనకా రామయ్య స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ మండల వెంకటస్వామి నాయుడు బందరు సమితిఅధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు భారత్‌సేవక్ సమాజ్ ఆదర్శాలను అభినందిస్తూ ప్రసంగించారు.

గ్రామీణ సంచార ప్రకృతి చికిత్సా శిబిరాలు

గుంటూరు జిల్లాలో గాంధి నిధివారిచే ఏర్పాటు

తెనాలి, జనవరి 12—గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ వారిచే ఏర్పాటు చేయబడి, రామకృష్ణా ప్రకృతి ఆశ్రమం, భీమవరంవారి ఆధ్వర్యంలో నడుపబడుతున్న గ్రామీణ సంచార ప్రకృతి చికిత్సా శిబిర కార్యక్రమం గుంటూరు జిల్లాలో గత నెల 11 వ తేదీ నుంచి ప్రారంభమైంది. ఈ శిబిరాలను ప్రకృతి వైద్య విశేషజ్ఞులు అయిన శ్రీ మావులేటి సత్యనారాయణరాజు ఒక శ్రీ, ఒక పురుష సహోద్యోగుల తోడ్పాటుతో నిర్వహిస్తున్నారు. సమాయ తొమ్మిది మాసాలపాటు 16 శిబిరాలను పబ్బిచు, తూర్పు గోదావరి జిల్లాలలో నిర్వహించి ఈ దళం గుంటూరు జిల్లాకు వచ్చింది.

ఆంధ్రదేశంలో ప్రకృతి వైద్య విధానమహాలైన శ్రీ పుచ్చా వెంకట్రామయ్యచే దుగ్గిరాలలో గత నెల 11 వ తేదీన సర్వోదయ ప్రకృతి చికిత్సాలయ ప్రారంభంతోపాటు ఈ శిబిర కార్యక్రమంకూడా ప్రారంభించబడింది. 26 వ తేదీవరకు ఈ శిబిరం దుగ్గిరాల గ్రామంలో నిర్వహించబడింది. గ్రామంలో అనేకమంది రోగులకు ప్రకృతి వైద్యంచేసి తగు సలహాలు నివ్వడంతోపాటు స్థానిక జిల్లాపరిషత్ బాలురు, బాలికోన్నత పాఠశాలలలో సూర్య నమస్కారాలు, ఆసనాలు నేర్పే కార్యక్రమంకూడా జరుపబడింది.

26 వ తేదీనుంచి తెనాలిలో డాక్టర్ వెంపటి సూర్యనారాయణ ఆధ్వర్యాన జరుగుతున్న సర్వోదయ పాత్ర కార్యాలయంలో ఈ శిబిర కార్యక్రమం ఆరంభమైంది. శిబిర సంచాలకులైన శ్రీ మావులేటి సత్యనారాయణరాజు ఇంతవరకు తెలిలోగల సర్వోదయ మహిళాసేవాకేంద్రం, స్థానిక హిందీ ప్రేమీమండలి, హిందీమహా విద్యాలయం, వాణీవిద్యాలయంలో యోగాసన, సూర్య నమస్కారాలతో ప్రసక్తులు జరిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు వీటిని నేర్పుతున్నారు. ప్రకృతి చికిత్సా విధానం గురించి తెనాలి పేటలలో ప్రచారం చేసి రోగులకు తగిన ఉపచారాలు చేస్తున్నారు. ఈమని, పెదరావూరు, బుర్రిపాలెము, తదితర పరిసర గ్రామాలకు కూడ వెళ్ళి ప్రచారం చేస్తున్నారు.

జిల్లాలోని ఇతర గ్రామాలలో సంచారం జరుపుతూ ఈ దళంవారు ఇంకా సుమారు రెండు నెలలపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని శ్రీ చర్ల జనార్దనస్వామి పేర్కొన్నారు.

హిందీ యోగ్యతాపత్ర వితరణోత్సవం

హైదరాబాద్‌లో నిర్వహణ

హైదరాబాద్, జనవరి 12—దక్షిణభారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర కార్యాలయం ఆవరణలో హైదరాబాద్ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యాన హిందీ యోగ్యతా పత్ర వితరణోత్సవం, పండిత సన్మానం డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి యోగ్యతా పత్రాలు బహుమతులు ఇచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి డాక్టర్ దివాకర్ వేంకటావధానికి, హిందీ శాఖాధిపతి శ్రీ రామనిరంజన పాండేకు బహుమతులవలతో సన్మానం చేయబడింది. మండలి కార్యదర్శి శ్రీ నరసింహమూర్తి స్వాగతం చెబుతూ మండలి కార్యకలాపాలను వివరించారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ సభా కార్యకలాపాలను వివరించారు. డాక్టర్ గిడుగు వేంకటసీతాపతి అధ్యక్షతన వహించారు. డాక్టర్ బొడ్డపాటి కుటుంబరావు, పండిత భీమదేవశాస్త్రి శ్రీ వేంకటాచారి, శ్రీ పాండే పాండితీ ప్రకర్ష, వక్తిత్వాలను గురించి ముచ్చటించారు.

మండలి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్ సత్యనారాయణ ధన్యవాదాలు, జనగణమనతో కార్యక్రమం ముగిసింది.

పొన్నూరు మునిసిపాలిటీ ప్రణాళికా సంఘం

జనాభా ప్రాతిపదికపై జరగలేదని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, జనవరి 12—పొన్నూరు మునిసిపాలిటీకి చతుర్థ ప్రణాళికలో మునిసిపాలిటీ ప్రణాళికను రూపొందించడానికి తొమ్మిది మంది సభ్యులతో పొన్నూరు మునిసిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె శేషయ్య ఒక కమిటీని ఏర్పాటుచేశారు. కమిటీ నియామకం సభ్యులతో సంప్రతించకయే జరిగినట్టు తెలియవచ్చింది. జనాభా ప్రాతిపదికపై జరగలేదని పౌరులు ఆందోళన చెందుతున్నారు. హరిజనులకు, మహమ్మదీయులకు సభ్యత్వం లేదని అనుకొంటున్నారు.

సంవత్సరం గడచినా వెయ్యని వీధి దీపాలు

గుంటూరు జిల్లా పొన్నూరునుంచి బాపట్లపోయే జి. టి. సి. రోడ్డువందు శాంతినగర్ నుంచి వీవర్స్ కాలనీవరకు ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు వారిచే వీధిదీపాల నిమిత్తం స్తంభాలు ఇప్పటికి సుమారు సంవత్సరం క్రిందట పాతబడినవి. కాని ఇంతవరకు వాటికి వైర్ లైన్ లాగలేదు. హైవేస్‌శాఖ, విద్యుచ్ఛక్తిశాఖ మధ్య సమన్వయం లేని కారణంగా పనులు జరగలేదని తెలియవచ్చింది.

కొండపాటూరులో 'గ్రామసభ'

పొన్నూరు పంచాయతీ సమితి కొండపాటూరులో ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావు అధ్యక్షతన గ్రామసభ సమావేశం జరిగింది. కొండపాటూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ రామినేని వెంకట్రావు పంచాయతీ బడ్జెట్ నివేదిక చదివారు. చర్చలలో ఓటర్లు అధికోత్సాహంతో పాల్గొన్నారు.

స్థానిక పాఠశాల భవనదాత శ్రీ ముత్తినేని కోటయ్యను సమితి అధ్యక్షులు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా మండలి, పంచాయతీ సమితివారు అధ్యక్షులకు వినత పత్రాలు సమర్పించారు. సమితి సభ్యులు శ్రీ ఎ. రాఘవయ్య, శ్రీ చిట్టెయ్య ఉపన్యసించారు.

ఉస్మానియా సెనెట్‌కు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

నల్లగొండ, జనవరి 12— నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఉస్మానియా యూనివర్సిటీ సెనెట్‌కు పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. రంగారెడ్డి 54 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఓటర్లకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి కృతజ్ఞతలు ప్రకటించారు.

సంస్కృతిపట్ల ప్రజలలో వెల్లివిరుస్తున్న ఆసక్తి

కళాకారులు గుర్తించాలని ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం అభిభాషణ

ఏలూరులో నృత్య, నాటక పోటీలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, జనవరి 12—

సంస్కృతిపట్ల ప్రజలలో వెల్లివిరుస్తున్న ఆసక్తిని కళాకారులు గుర్తించాలని మొన్న ఇక్కడ జరిగిన సభలో ఉపన్యసిస్తూ ఏలూరు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం అభిభాషించారు.

స్థానిక వై. ఎం. హెచ్. ఎ. హాల్‌లో జరుగుతున్న నాటక, నృత్య ప్రదర్శనల పోటీల సందర్భంలో రెండవ రోజున జిల్లా జడ్జి శ్రీ కె. అప్పలనరసయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ సుబ్రహ్మణ్యం వ్యవస్థీయ ఈదర వెంకట్రావు పంతులు చిత్రపటాన్ని కళాక్షేత్రం భవనంలో ఆవిష్కరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో శ్రీ పంతులుగారి ప్రతిభా విశేషాలను ప్రస్తావించారు. వారి సామర్థ్యం, పట్టుదలను ప్రస్తుతించి, వారి కృషికి జోహార్లర్పించారు.

కర్ణాటక సంగీతం, సంప్రదాయాల విషయంలో మనం వెనుకబడి వున్నామని, కర్ణాటక సంగీతాన్ని, నృత్యాన్ని మనం అభివృద్ధి పరచాలని. వ్యక్తులలో నిక్షిప్తమైవున్న ప్రజ్ఞా ప్రాభవాలను వెలికితీయవలసిన కార్యత సంఘం పైనే వున్నదని అయన అభిభాషించారు.

విజయవాడనుంచి ప్రత్యేకాహ్వానితులుగా వచ్చిన శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠి తమ సందేశమిస్తూ, ప్రస్తుతం సంగీతంపట్ల పూర్వపు ఆదరణ కొంత తగ్గినా అభిరుచి మాత్రం తగలేదని, పిఠాపురం నాటకాలలో సంగీత నృత్యాలుండేవని. కూచిపూడివారుకూడా వీరికి ప్రాధాన్యత నిచ్చి ప్రచారంలో వుంచారని, నేడు సాంఘిక, వరస నాటకాలు ప్రాధాన్యం పొందుతున్నాయని, వానితోపాటే సంగీత నృత్యనాటకాలు కూడా ప్రచారంలో వున్నాయని ఉగ్గడించారు. వివిధ రూపాలు అభివృద్ధి చెందడం అనవరమే నన్నారు

ఇండియాలో టెలివిజన్ కార్యక్రమాలు

స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ ద్వారా నిర్వహించాలని అమెరికన్ నిపుణుని సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 12— భారత దేశంలో టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారంచేసే కేంద్రాల నిర్వహణకు స్వతంత్ర ప్రతిపత్తి గల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం బాగుంటుందని, అమెరికాలో టెలివిజన్ వ్యాఖ్యాతగా పనిచేస్తున్న లూయి ఎమ్ లయన్స్ సూచించారు.

నిన్న ఇక్కడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ లయన్స్, ఈ కార్పొరేషన్‌తో రాజకీయ పేత్తలకు ఎట్టిప్రమేయం వుండకూడదని, అలావుండడం ఆ కార్పొరేషన్ పూర్తిగా స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అయినప్పుడే సాధ్యపడుతుందని అన్నారు.

అమెరికాలోను, బ్రిటన్‌లోను పత్రికల రంగంలో గుత్తవ్యాపారం ప్రబలకున్నదని ఆయన విమర్శించారు. పత్రికల యాజమాన్యం కొద్దిమంది చేతుల్లోకాక ఎక్కువమంది చేతులో వుండడం వలన పత్రికల రంగంలో ప్రతాస్వామ్య దోరణులు ప్రబలడానికి దోహదం కల్గుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఏవిన్న దోరణ లుండడం సహజమని, ఈ భావవైరుధ్యం లేకపోతే పత్రికలు అనాసక్తికరంగా వుంటాయని శ్రీ లయన్స్ అభిప్రాయపడ్డారు.

సమావేశ ప్రారంభంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ అబిద్‌అలీ, శ్రీ లయన్స్‌కు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బి. నాగేశ్వరరావు వందన సమర్పణచేశారు.

పది లక్షల టన్నుల బియ్యం సేకరణకు ప్రభుత్వం నిర్ణయం

—నర్సాపురంలో అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నర్సాపురం, జనవరి 12—

జనవరి నుంచి అక్టోబర్ వరకు రాష్ట్రంలో పది లక్షల టన్నుల బియ్యం సేకరించనున్నట్టు సివిల్ సప్లయిస్ డిప్యూటి కమిషనర్ శ్రీ ఎన్, కె మురళీధరరావు నే డిక్కడ తెలియజేశారు

అందులో ఏడున్నర లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయబడతాయని, రెండున్నర లక్షల టన్నులు రాష్ట్రంలో వినియోగార్థం నిల్వవుంచలామని శ్రీ మురళీధరరావు పేర్కొన్నారు.

జనవరిలో లక్ష 25 వేల టన్నుల బియ్యం సేకరించడానికి కార్యక్రమం రూపొందించామని, అందులో లక్ష టన్నులు ఎగుమతి చేస్తామని సివిల్ సప్లయిస్ డిప్యూటి కమిషనర్ వెల్లడించారు.

ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు, నర్సాపురంలలో మిల్లర్లు, బియ్యం వ్యాపారులు నిన్న డిప్యూటి కమిషనర్‌ను కలుసుకొని, తమవద్ద అధిక మొత్తంలో నూకలు నిల్వవడివున్నాయని, వాటిని రాష్ట్రం వెలుపలకు ఎగుమతి చేసుకొనడానికి అనుమతించాలని విజ్ఞప్తులు సమర్పించారు.

బియ్యం ఎగుమతులకు వ్యాగన్లు లభించడం దుర్లభంగా వున్నదని, కావున తగు సహాయం చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయం పరిశీలిస్తానని శ్రీమురళీధరరావు వాగ్దానం చేశారు. కేంద్ర గిడ్డంగులకు సరుకు విడుదలచేయడానికి మిల్లర్లను అనుమతించినట్టు తెలుస్తున్నది, అయితే అక్కడ వ్యాగన్ల సప్లయి లేదు.

రాజధాని న్యూస్‌రీల్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12— కడప జిల్లాలోని తిప్పరాజు వల్లిలో నలుగురు కలిసి ఒక వ్యక్తిని గత శుక్రవారం నాడు హత్య చేశారని ఇక్కడి పోలీసు శాఖ వర్తమానం అందింది.

• • •

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు నాంపల్లి నియోజకవర్గం నుంచి జరిగే పోటీలో కాంగ్రెస్ టికెట్ కోసం తొమ్మిది మంది అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకొన్నారు. ఈతొమ్మిది మందిలో శ్రీ బి. రామానందగుప్తకు కాంగ్రెస్ టిక్కెట్ లభించగలదని తెలుస్తున్నది.

కార్పొరేషన్‌లో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎమ్. బాబూరావు మృతితో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి ఈ ఎన్నిక జరుగుతున్నది.

నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ జనవరి 16. ఏప్రిల్ 21 న పోలింగ్ జరుగుతుంది

* * *

యాత్రికుల సౌకర్యార్థం సూర్యాపేటలో ఒకటి, జహీరాబాద్‌లో ఒకటి, మోటల్‌లను (పెట్రోల్ బంకులతోసహా వుండే హోటళ్ళు) స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని సమాచార శాఖ మంత్రి శ్రీ గురుమూర్తి ప్రకటించారు.

* * *

హైదరాబాద్ వర్తక సంఘం సర్వసభ్య సమావేశం నిన్న శ్రీ బార్పిలాల్‌గుప్త అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలోని కొన్నిబంధనలనుగురించి సమావేశం చర్చించింది. సెలెక్ట్ కమిటీకి ఒక విజ్ఞాపన పత్రాన్ని సంఘం సమర్పిస్తుంది.

సర్వసభ్య సమావేశంలో పలువురు వక్తలు చట్టాన్ని విమర్శించారు. ఈ చట్టం యజమానుల కంటె ఉద్యోగులకే ఎక్కువ లాభదాయకంగా వుందని శ్రీ గుప్త అన్నారు. ఒక ఉద్యోగిని పని నుంచి తొలగించాలంటే యజమాని ఆ ఉద్యోగికి ఒక నెల నోటీసు ఇవ్వాలని చట్టం ఆదేశించిందని, కాని ఇటువంటి బాధ్యతనే ఉద్యోగిపైన మోపలేదని అయన అన్నారు.

* * *

రిపబ్లికన్ పార్టీ సత్యాగ్రహాన్ని రాష్ట్రంలోని మరి 40 కేంద్రాలకు విస్తరించడం ఒకటవ తేదీ నుంచి విస్తరిస్తామని ఆ పార్టీ రాష్ట్ర శాఖాధ్యక్షుడు శ్రీ బి. వి. రమణయ్య ఇక్కడి జరిగిన విలేకరుల సభలో ప్రకటించారు.

రిపబ్లికన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులుగా శ్రీ బి. వి. రమణయ్య మొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో ఎన్నికైనారు.

* * *

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జనవరి 14వ తేదీన మహబూబియా బాలికల పాఠశాలలో కుటుంబ జీవన విద్యా సంస్థకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు.

ఈ సంస్థ కుటుంబ జీవనంలో అరుమాసాల డిప్లమా కొర్సును నిర్వహిస్తుంది.

విజయవాడ బార్ అసోసియేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, జనవరి 12— విజయవాడ బార్ అసోసియేషన్‌కు 1965-66 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని నిన్న ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు చౌదరి, ఉపాధ్యక్షులు: శ్రీ కొత్తూరి శ్రీరామమూర్తి. కార్యదర్శి: శ్రీ కె. శంకరరావు. సంయుక్త కార్యదర్శి: శ్రీ నే రెళ్ళ లక్ష్మణరావు. లైబ్రేరియన్: శ్రీ కె. కోటేశ్వరరావు.

దక్షిణ భారత మిల్లుయజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. వి. మాకే జనవరి 11 వ తేదీన మాట్లాడుతూ, వివిధ రంగాలలో పరిశ్రమోత్పత్తి విషయమై సముచిత విధానాన్ని రూపొందించడానికి సూర్కెంట్ పరిశోధన కొర్పడగలదని చెప్పినట్లు కోయంబత్తూరు వార్త.

న్యూఢిల్లీలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సందర్భంగా ఇటీవల సినిమా పరిశ్రమపై ఏర్పాటైన గోష్ఠికి కేంద్ర సమాచార, ప్రచారశాఖా మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

వెల్‌కమ్ క్రికెట్

విజయవాడ, జనవరి 12— పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వెల్‌కమ్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజయవాడకు చెందిన వెల్‌కమ్ క్రికెట్ క్లబ్ మోడరన్ క్రికెట్ క్లబ్‌పై మూడు వికెట్ల తేడాతో గెలుపొందింది.

విజేతలలో వెంకటేశ్వర్లు బ్యాటింగ్‌లోను (25 పరుగులు), ఎన్. లక్ష్మణ్ బౌలింగ్‌లోను (నాలుగు వికెట్లు) ప్రావీణ్యం చూపించి తమ జట్టు విజయానికి తోడ్పడ్డారు.

మోడరన్ క్రికెట్ క్లబ్‌లో సి.హెచ్. బాబూరావు (20 పరుగులు) ఎస్. చిన్నయ్య (22 పరుగులు) బాగా బ్యాటింగ్ చేశారు. సి ఎం. బాబూరావుకు మూడు వికెట్లు దక్కినవి.

స్కోరు:

మోడరన్ క్రికెట్ క్లబ్ 92 పరుగులు. సి హెచ్. బాబూరావు 20; చిన్నయ్య 22, ఎన్ లక్ష్మణ్ 4 కి 23.)

వెల్‌కమ్ క్రికెట్ క్లబ్: ఏడు వికెట్లకు 96. వెంకటేశ్వర్లు 25, (సి. ఎం. బాబూరావు 3 కి 37)

ఉద్యోగావకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి

జనాభా పెరుగుదల, పరిమితమైన వనరులు అవరోధంగావున్నట్టు సంజీవయ్య వివరణ

న్యూఢిల్లీ, జనవరి 12—

దేశంలో జనాభా, కార్మికుల సంఖ్యకూడా పెరగడం, ఆర్థికమైన, తదితరమైన వనరులు పరిమితంగా వుండడం అందరకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవరోధంగావున్న ముఖ్యాంశాలని కేంద్ర కార్మికశాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నే డిక్కడ చెప్పారు.

మన ప్రణాళికలలో ఉద్యోగావకాశాల కల్పనకు కృషి జరిగినా యింకా నిరుద్యోగ సమస్య నానాటికి పేరుగుతూనే వున్నదని ఆయన అన్నారు.

ఉద్యోగావకాశాలను పరిశీలించే కేంద్ర సంఘం సమావేశంలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ తృతీయ ప్రణాళిక ప్రారంభమయ్యే నాటికి సుమారు 80 లక్షల మంది నిరుద్యోగులున్నారని. కాగా 1961-66 సంవత్సరాల మధ్య 170 లక్షల మంది కార్మికులు నిరుద్యోగులుగా వున్నట్టు తేలినదని. దీనితో మొత్తం 250 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించవలసి వచ్చినదని అన్నారు.

తృతీయ ప్రణాళికలో 130 లక్షల మందికి ఉద్యోగవకాశాలు లభించగలవని అంచనా వేశామని అప్పుడు నాల్గవప్రణాళిక ప్రారంభం నాటికి 120 లక్షల మంది నిరుద్యోగులు వుండగలరని అన్నారు.

నాల్గవ ప్రణాళిక ముసాయిదాలో సూచించిన ప్రకారం 230 లక్షల నుంచి 250 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చునన్నారు.

నిరుద్యోగ సమస్యతోపాటు తగినంత పనిలేని వారికి చేతినిండా పనిచూపే సమస్య కూడా ఉత్పన్నమైనదని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వివిధ రంగాలలో ఉద్యోగావకాశాల కల్పన లక్ష్యాలను ప్లానింగ్ కమిషన్ రూపొందిస్తున్నదని ఆయన తెలిపారు.

గ్రామ ప్రాంతాలలో ఉద్యోగావకాశాలు కల్పించడాన్ని గురించి శ్రీ సంజీవయ్య ప్రస్తావిస్తూ గ్రామ ప్రాంతాలలోని అభివృద్ధి కార్యక్రమాలలో సన్నిహితత్వం కలిగి వుండేటట్టు అక్కడ ఉద్యోగ సమాచార సహాయక కేంద్రాలు పనిచేసే తీరును ప్రభుత్వం మరింత చైతన్యవంతం చేస్తున్నదన్నారు.

వ్యవసాయ కార్మికులతో నిరుద్యోగాన్ని గురించి చర్చించే నిమిత్తం త్వరలో ఒక ప్రత్యేక గోష్ఠిని ఏర్పాటు చేయాలని కార్మిక మంత్రిత్వశాఖ సంకల్పించినట్టు శ్రీ సంజీవయ్య చెబుతూ ఇతర అధికార, అనధికార సంస్థల తోడ్పాటుతో యిది ఏర్పాటు కాగలదన్నారు.

రెవిన్యూ శాఖలో ఉద్యోగుల రిట్రెంచ్‌మెంట్

హైదరాబాద్, జనవరి 12 — పరిపాలనా సామర్థ్యం పెంపొందించాలన్న పేరుతో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ప్రస్తుతం రెవిన్యూ శాఖలో పెద్దఎత్తున ఉద్యోగుల రిట్రెంచ్‌మెంట్‌కు, హోదా తగ్గింపుకు దారి తీసినవి.

రాష్ట్ర ఎస్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములు నిన్న ఒక ప్రకటన చేస్తూ, సివిల్ సప్లయిస్ నిల్చిందని తొలగించడంవల్ల 60 మంది తహసీల్దార్లు, 220 మంది అప్పర్ డివిజన్ గుమస్తాల హోదా తగ్గించబడిందని, 400 మంది లోయర్ డివిజన్ గుమస్తాలు, అదే సంఖ్యలో జవాన్లు రిట్రెంచ్ చేయబడినారని తెలిపారు.

ఆరు నుంచి పది సంవత్సరాల వరకు సర్వీసు కలవారి హోదా తగ్గించ బడిందని. నాలుగు నుంచి ఆరు సంవత్సరాల వరకు సర్వీసుకల వారిని ఉద్యోగంనుంచి తొలగించివేశారని ఆయన అన్నారు.

ఇది రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న పరిపాలనా సంబంధమైన మార్పుల ఫలితమని ఆయన చెప్పారు.

ఈ విషయం రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, రెవిన్యూబోర్డు సభ్యులకు ఎన్. జి. ఓ. ల సంఘం విజ్ఞప్తి చేసిందని, ముఖ్యమంత్రితో ఇంటర్వ్యూను కూడా తాము కోరామని ఆయనచెబుతూ, ప్రభుత్వంవారి స్వనిక కృషితో తమ విజ్ఞప్తిని పరిశీలించి ఉద్యోగుల రిట్రెంచ్‌మెంట్ తొలగించగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలని రంగా సూచన

శ్రీ రాజశేఖర రెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12— కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని సూచించినందుకు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగాను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి ఒక ప్రకటనలో నిశితంగా విమర్శించారు.

భూస్వామ్య శక్తులు, గుత్త పెట్టుబడిదారీ శక్తుల ప్రతినిధులైన ఆచార్య రంగా ఆయన స్నేహితులు దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమాలు అభివృద్ధి చెందడం చూచి భయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీని నిషేధించవలసిందని ద్వారా రైతాంగం, శ్రామిక వర్గాలను అణచివేయాలని స్వతంత్రపార్టీ నాయకుడు చూస్తున్నారని శ్రీ రాజశేఖరరెడ్డి ఆరోపించారు.

స్వతంత్రపార్టీని నిషేధించాలని కమ్యూనిస్టు పార్టీ కోరడంలేదని, ఆ పార్టీ విధానాలను బయటపెట్టి దానిని ఎదుర్కొనాలని కోరుతున్నామని శ్రీ రాజశేఖరరెడ్డి వివరించారు.

పౌరస్వత్వాల సమితి ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 12 — అఖిల భారత పౌర స్వత్వాల సమితి కార్యవర్గం నిన్న యిక్కడ శ్రీ ఎన్. సి. చటర్జీ అధ్యక్షతన సమావేశమై రక్షణ నిబంధనల కింద దేశవ్యాప్తంగా వెయ్యి మందికి అరెస్టు చేయడం పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ తీర్మానించింది.

దేశ భద్రతను పరిరక్షించే కృషిలో తాను ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా బలపరచగలనని అయితే యిలా పెద్దఎత్తున అరెస్టులు చేయడం ప్రజా స్వామ్యానికి, పౌర స్వత్వాలకు విరుద్ధమని ఈ సమితి తీర్మానంలో వివరించింది.

దేశ ద్రోహకరమైన కార్యకలాపాలు చేస్తున్నట్టు ఆరోపించబడిన ప్రతి వ్యక్తిపైన విచారణ జరిపించాలని ఈ తీర్మానం కోరింది.

ఏలూరులో శ్రీ వల్లభనేని కోటేశ్వరరావు మృతి

ఏలూరు, జనవరి 12— దేశభక్తులు శ్రీ వల్లభనేని కోటేశ్వరరావు ఏలూరులో ఏడవ తేదీన మృతి చెందారు. శ్రీ కోటేశ్వరరావు 1941 లో మహాత్మా గాంధీజీ ప్రారంభించిన వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని కఠిన కారాగారశిక్ష అనుభవించారు.

దేశ సమైక్య కృషిలో కళాకారుల పాత్ర

ప్రముఖమయినదని హైదరాబాద్ సభలో గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్లై ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 12—

కళల ద్వారా భారతీయ సంస్కృతి సంపదను ప్రతిబింబింప చేయడానికి కళాకారులు తీవ్రంగా కృషిచేస్తూ జాతీయ సమైక్యానికి తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్లై నే డిక్కడ సమావేశం అయిన అఖిలభారత కళాకారుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ విజ్ఞప్తి చేశారు.

జూబ్లీ హాలులో జరిగిన ఉత్సవానికి అఖిలభారత లలితకళా అకాడమీ చైర్మన్, గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ అధ్యక్షత వహించారు.

ప్రఖ్యాత కళాకారులు, శ్రీమతి దేవికా రాణి, శ్రీ నికోలస్ రియోరిచ్, డాక్టర్ ముల్కరాజ్ ఆనంద్, శ్రీ హిల్లర్ ప్రభృతులు ఈ సమావేశానికి హాజరైనారు.

"జీవితంలో ఆనందానికి కళాకారులు దోహదం చేస్తారు. చిన్నవయస్సులోనే కళాభిరుచికి సంబంధించిన మూల సూత్రాలను ప్రజలకు బోధించి శిక్షణఇవ్వడం అవసరం" అని శ్రీ పిళ్లై అన్నారు.

"కళాకారులు కళా కేంద్రాలను దర్శించాలి అట్టి వానిని సందర్శించడంచేత కళాకారులలో స్ఫూర్తి, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని గవర్నర్ చెప్పారు.

"నాగార్జున కొండ కళలకు నిలయం, అది దర్శించిన ప్రతివాడు మన పూర్వుల కొన్నుత్యాన్ని, ప్రాచీన వైభవాన్ని గుర్తింపగలడు. ఆ స్థాయికి మనం చేరుకోవాలనే స్ఫూర్తిని అవికలుగ జేస్తాయి" అని శ్రీ పిళ్లై వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ త్వరలోనే ఈ అకాడమీలు సంపూర్ణ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలుగా వ్యవహరించగలవనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ద్వేషాలకు తావు లేకుండా భిన్న భిన్న అభిరుచులను సహనశీలంతో స్వీకరించగల ఓరిమిని అకాడమీ సభ్యులు కలిగివుండాలని. అకాడమీని ఉన్నతస్థాయికి తీసుకుపోవడం సభ్యుల విధి అని శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ చెప్పారు.

రాష్ట్ర స్థాయిలో అకాడమీల స్థాపన కొద్ది సంవత్సరాలలో లలిత కళా అకాడమీ సాధించిన పురోగతిలోచెప్పుకో తగిందని శ్రీ మెహదీ నవాజ్ జంగ్ పేర్కొన్నారు.

రాష్ట్ర లలిత కళా అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి వందన సమర్పణ చేశారు.

ధరలు

విజయవాడ, జనవరి 12—

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	220.00
పాతవి	280.00
రాజమండ్రిలో కొత్తవి	180.00
పాతవి	250.00
అమలాపురంలో కొత్తవి	175.00
పాతవి	245.00
పాలకొల్లులో కొత్తవి	180.00
పాతవి	270.00

అపరాలు

కందులు 100 కి॥ గ్రా॥	105.00
మినుములు	70.00
పెసలు	93.00
శనగలు	—
పేడుశనగకాయ	—
పేడుశనగపప్పు	—
పేడుశనగనూనె	247.50

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కి॥ గ్రా॥	74.00
అ స్కుల్లు	63.00

ధాన్యం ధరలు

అక్కుల్లు 75 కి॥ గ్రా॥	29.25
సంబర్లు (కిచిడి)	33.75

మండపాక పంచాయతీ

టెండరు నోటీసు

ది 22-1-65 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలవరకు పంచాయతీ స్పెషల్ ఆఫీసరు గారిచే పంచాయతీ ఆఫీసువద్ద యీ దిగువ రోడ్లు వగైరా పనులు చేయుటకు పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి వీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదేరోజున కంట్రాక్టర్ల సమక్షములో 4.30 గంటలకు టెండర్లు తెరువబడును ఎస్టిమేట్లు యీ దుకు సంబంధించిన రికార్డు ఆఫీసు పని చేయు కాలములో చూచుకొనవచ్చును. గవర్నమెంటు వారి అప్రూవు చేయబడిన కంటెనీలు మాత్రము రేటు Quote చేయవలయును.

పని పేరు	ఎస్టిమేటు విలువ	ధరావత్తు
1. శ్మశాన రోడ్డుకు తూర్పువైపు రివిట్‌మెంటు	3,800/-	190/-
2. క్వారీ రబ్బిషు రోడ్లు - 3	2,900/-	145/-
3. లెట్రిను కట్టు స్థలములో మట్టితో ఎత్తు చేయుట - 3	3,710/-	190/-
4. ఓవరు హెడ్డు టాంకువద్ద రిటైనింగు వాలు కట్టుట	2,200/-	110/-
5. శ్మశాన భూమి పెంపకము	1,000/-	50/-
6. పంచాయతీకి కానవలసిన 3' 2' 1½' మరియు 1' తూరలు కాలర్పుకోవడానికి Rft రేటు Quote చేయుట.	—	50/-

Note:— గవర్నమెంటువే అప్రూవు చేయబడినట్టి వృత్తములు పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగార్కి దాఖలు చేయవలెను. లేనిచో వారి quotations తిరస్కరించబడును.

(సం.) ఆర్. రామకృష్ణంరాజు
స్పెషల్ ఆఫీసరు.

ది 3-1-1965

నూజివీడు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు Roc No. 201A/64 A2

నూజివీడు గ్రామ పంచాయతీ యేర్పాటులో సుమారు రు 80,600/- లు ఎస్టిమేటు విలువగల రోడ్డుపన్ను మరియూ డ్రయిన్ పన్ను చేయుటకు గాను సీలువేసిన టెండర్లు 25-1-65 వ తేదీ సోమవారము సాయంత్రము 3.00 గంటల వరకు, నూజివీడు పంచాయతీ కార్యనిర్వాహణాధికారి వారిచే తీసికొనబడును. టెండర్లు అదేరోజున సాయంత్రము 3.15 నిమిషములకు హాజరైన టెండరు దార్ల సమక్షమునందు తెరువబడును.

పని పేరు	సుమారు ఎస్టిమేట్లు విలువ	కట్టవలసిన ధరావతు
నూజివీడు పంచాయతీ యేరియాలో రోడ్డు వర్కులు డ్రయిన్ వగైరాలు	సుమారు రు 80,600/- లు	నూటికి రు 5% లు చొప్పున

పని ఎస్టిమేటు విలువకు రు 5% ధరావతు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. పనియొక్క వివరము కట్టవలసిన ధరావతు. టెండరు షరతులు, మిగిలిన యితర విషయములు కోరు వారు యీ ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం.) జి. వి. రాఘవరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

నూజివీడు, ది 7-1-1965.

వుయ్యూరు గ్రామ పంచాయతీ

టెండరు

కృష్ణాజిల్లా వుయ్యూరు గ్రామ పంచాయతీ తాలూకా 1 వ అయిటం దాఖలా పనులకు పరసెంటేజి పద్ధతిమీద, 2 వ అయిటము దాఖలా డిపార్టుమెంటల్ పనులకు మెటీరియల్స్ మరియు సర్వీసెస్ సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది 22-1-65 తేదీ శుక్రవారం సాయంత్రము 4.00 గంటలవరకు ఇ. ఓ. చే గాని, వారి అర్హతు పొందిన వారిచే గాని తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4.30 గంటలకు పబ్లిక్ ఆఫీసులో తెరువబడును. ప్రతి పనికి 5% డిపాజిట్టు చేయవలెను. ఇతర వివరములు ఆఫీసు పని వేళలందు తెలుసుకొనవచ్చును.

1. (ఎ) సాంబుచెర్వు రోడ్డు	రు 3 500/-
(బి) గఫూర్ సాహెబు వీధి	రు 1,500/-
(సి) బోగేంద్రుడు వీధి	రు 1 200/-
(డి) హిందు క్రొత్త స్మశానములోని చెర్వు మరమ్మతు	రు 2,100/-
2. (ఎ) కాపుల రామాలయం ఉత్తర ప్రక్క వీధికి నైదు కాల్వలు కట్టుట	రు 2,400/-
(బి) అదిరాజువారి బావినుండి M. H. రోడ్డు వరకు నైదు కాల్వలు కట్టుట	రు 3,400/-

9.1.1965. ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

జంట నగరాలలో పాలధర హెచ్చింపు

ఫిబ్రవరి 1 వ తేదీనుంచి అమలులోకి రాగలదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12— ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి పాల రేటును కిలో రూపాయి నుంచి 1.20 పైసలను పెంచుతున్నట్టు జంటనగరాలలోని పాలవర్తకులు వినియోగదారులకు తెలియజేశారు.

ఆహార ధాన్యాల వంటి నిత్య జీవితావసర వస్తువుల ధరలు ఈవరకే పెరిగి వుండడం వల్ల, పాల ధరలుకూడా పెరిగిన పక్షంలో మరిన్ని చిక్కులకు లోనుకావలసి వస్తుందని గృహిణులు ఆందోళన చెందుతున్నారు.

దీనివల్ల టీ. కాఫీల ధరలు కూడా పెరిగే సూచనలు వున్నవి. పాల వర్తకులకు అదనంగా చెల్లించారని నికిందరాబాద్ హోటల్ యజమానులు ఒక నిర్ణయం తీసికొన్నారు. ఇదే నిర్ణయాన్ని హైదరాబాద్ హోటల్ యజమానులు కూడా తీసికొనగలరని అనుకొంటున్నారు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.